

నిజాలను నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి

- సర్దార్ వల్లభాయి పటేల్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 106 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (07-08-2022) | పేజీలు : 9


## ప్రభుత్వ దాష్టీకాలపై మహిళలు ముందుండి పోరాడాలి



**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్, (జనస్వరం) :** ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విపక్ష పార్టీల కర్తవ్యం. ఆ బాధ్యతను జనసేన పార్టీ ఎప్పుడూ విస్మరించదు. దానిని నిర్వర్తించేందుకు జనసేన పార్టీ వీర మహిళలు వెళ్తే అధికార పక్ష ఎమ్మెల్యే దుర్భాషలాడటం దురదృష్టకరం. 10 రోజుల క్రితం డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం నియోజకవర్గం, గంటి పెదపూడిలో వరద బాధల్లో ఉన్న నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జనసేన పార్టీ వీర మహిళలు ప్రయత్నిస్తే వారిని అడ్డుకోవడం ప్రభుత్వ సంకుచిత ధోరణిని తెలియ చేస్తోంది. వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటన వేళ జనసేన పార్టీ జిల్లా నాయకుల్ని హౌస్ అరెస్ట్ లు చేసినా, ఏ మాత్రం తొణకకుండా వరద బాధితుల సమస్యలను చెప్పడానికి ప్రయత్నించిన జనసేన వీర మహిళలను అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి అసభ్య పదజాలంతో దూషించడం అత్యంత బాధాకరమని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గంటి పెదపూడిలో వరద సమస్యలపై అధికార పార్టీ ఎమ్మెల్యేను ధైర్యంతో నిలదీసిన వీరమహిళలకు పవన్ కళ్యాణ్ శాలువాలు కప్పి సత్కరించారు. వారికి వెండి మహిషాసుర మర్దిని అమ్మవారి ప్రతిమలను బహూకరించారు. పవన్ కళ్యాణ్ నుంచి సత్కారం అందుకున్న వారిలో గంటా స్వరూప, ఎమ్. ప్రియా సౌజన్య, చల్లా లక్ష్మీ, కె.నాగ మానస, సుంకర కృష్ణవేణి, మేడిసెట్టి సత్యవాణి, బోడపాటి రాజేశ్వరి, బర్రె లక్ష్మీ, మోటూరి కనకదుర్గ ఉన్నారు. గంటి పెదపూడిలో జరిగిన ఘటనపైనా, వరద బాధితులకు ఎదురైన సమస్యపైనా ఆరా తీశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "వరదల్లో చిక్కుకున్న వారి సమస్యలను చెబుతున్న వీర మహిళల మీద ఇష్టానుసారం ఎమ్మెల్యే నోరు పారేసుకోవడం హేయం. సమస్యలు పరిష్కరించండి అని వినతిపత్రం ఇవ్వడానికి జనసేన నాయకులు వస్తే ఎందుకు భయం..? ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం సాధారణ విషయం. అలా చేస్తేనే ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తెలుస్తాయి. ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనకు వస్తుంటే, ముందుగా అక్కడున్న నాయకుల్ని గృహ నిర్బంధాలు చేస్తున్నారు.

వరద బాధిత కుటుంబా లకు రూ.10 వేల ఆర్థిక సాయం ఇవ్వమని మేం కోరుతుంటే మీకు ఉలుకెందుకు..? సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులను ధైర్యంగా ఎదు ర్కొని నిలబడుతున్న వారిని ఇష్టానుసారం బూతు లు తిడుతున్నారు. కేసులు పెడుతున్నారు. జనసేన పార్టీకి వీర మహిళలు భవిష్యత్తు వారధులు. వారి పోరాటాలు మాకు స్ఫూర్తి మంత్రాలు. అడ్డగోలు కేసులకు, బెదిరింపులకు భయపడకుండా ధైర్యంగా నిలబడే వీర మహిళలకు పార్టీ ఎల్లపుడూ అండగా నిలబడుతుంది. వీర మహిళలు పార్టీకి పునాదులుగా పని చేస్తారు. వారి పోరాటాలను మరింత విస్తృతం చేసేందుకు పార్టీ తరఫున త్వరలోనే వర్క్ షాపులను నిర్వహించి, వర్తమాన సామాజిక, రాజకీయ విషయాలపైనా వారికి అవగాహన కల్పిస్తాం. కచ్చితంగా అద్భుతమైన ప్రజా నాయకురాళ్లుగా తయారు చేస్తాం.

**ప్రజల పక్షాన పోరాడాలి**

ప్రజాస్వామ్య దేశంలో మహిళల పాత్ర మరింత పెరగాలి. చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు జరిగేలా జనసేన పార్టీ తన వంతు ప్రయత్నం తప్పనిసరిగా చేస్తుంది. వీర మహిళల మీద ఇష్టారీతిన నోరు పారేసుకున్న ఎమ్మెల్యే మీద మహిళా కమీషన్ కు, మానవ హక్కుల సంఘానికి సైతం ఫిర్యాదు చేస్తాం. పార్టీలో మహిళలను గౌరవించుకుంటాం.. వారికి తగిన స్థానం ఇస్తాం. వీర మహిళల పోరాటాలను భావితరాలకు పాఠంగా చెప్పేలా మరిన్ని ప్రజా పోరాటాలు చేయాలని ఆశిస్తున్నాను" అన్నారు.

## ప్రతి పల్లెలో జనసేన బలంగా విస్తరిస్తోంది

**- సత్తుపల్లిలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు కొణిదెల నాగబాబు**



**సత్తుపల్లి, (జనస్వరం) :** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రతీ పల్లెలో జనసేన పార్టీ బలంగా విస్తరిస్తోందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సీతారామపురంలో జెండా దిమ్మెను ఆవిష్కరించిన అనంతరం నాగబాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులు రాజ్యాధికారం లక్ష్యంగా పని చెయ్యాలని సూచించారు. జన సైనికుల ఉత్సాహం ఎన్నికల సమయంలో జనసేనకు ఓట్లు వేయించే స్థాయిలో ఉపయోగ పడాలని అన్నారు. గ్రామాల్లో జనసేన విస్తరిస్తోన్న తీరు చూస్తుంటే జనసేన కోసం పని చేయాలనే ఆకాంక్ష. అందరిలో పెరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి రామ్ తాళ్లూరి పాల్గొన్నారు.

**క్రియాశీలక కార్యకర్తకు ప్రమాద బీమా చెక్ అందజేత**

ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రోడ్డు ప్రమాదానికి గురైన జనసేన క్రియాశీలక కార్యకర్త ఆళ్ళ నవీన్ కి నాగబాబు చేతుల మీదుగా నలభై వేల రూపాయల ప్రమాద బీమా చెక్, తాళ్లూరి రామ్ తరపున రూ.60 వేల చెక్ అందజేశారు. జనసేన తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మిరియాల రామకృష్ణ అధ్యక్షతన సత్తుపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పొలిట్ బ్యూరో సభ్యులు అర్హమ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యకుడు గోకుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్డీసీ ద్వారా తీసుకొచ్చిన అప్పుల్లో రూ.6 వేల కోట్లు ఎవరి అభివృద్ధి కోసం ఎటు మళ్లించారు?

- రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ ను అప్పుల కార్పొరేషన్ గా మార్చేశారు.
- మద్యపాన నిషేధం అని చెప్పి అమ్మకాలను భారీగా పెంచారు.
- మద్యంపై వస్తున్న ఆదాయాన్ని దారి మళ్లిస్తున్నారు.
- మ్యానిఫెస్టోలో మద్య నిషేధం అని చెప్పారు.. ఇప్పుడు ఆ హామీయే లేదు అంటున్నారు.
- పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏపీ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఎస్డీసీ)ను రాష్ట్ర అప్పుల కార్పొరేషన్‌గా వైసీపీ -ప్రభుత్వం మార్చేసిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఏపీ ఎస్డీసీ ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని, నాణ్యమైన విద్య, మహిళా సాధికారిత సాధిస్తామని గొప్పలు చెప్పి అప్పులు తీసుకొచ్చిన నాయకులు.. దొడ్డిదారిన జేబులు నింపుకొన్నారని తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పుల్లో రూ.6 వేల కోట్లు ఏమైపోయాయో లెక్కలు తేలలేదు అని స్పష్టం చేశారు. అవి ఎటుపోయాయి.. ఎవరి అభివృద్ధి కోసం మళ్లించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుంచి తీసుకొచ్చిన రూ.23వేల కోట్ల రుణాల్లో అమ్మ బడి, చేయూత, ఆసరా పథకాలకు రూ.16,899 కోట్లు ఇవ్వగా మిగిలిన కోట్లు సంగతి ఏమిటని ప్రశ్నించారు. ఈ అప్పుల వినియోగంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ 'ఏపీ స్టేట్ డవలప్మెంట్ కార్పొరేషన్ ను ప్రభుత్వం 2020 ఆగస్టులో ఏర్పాటు చేసింది. ఈ కార్పొరేషన్ ద్వారా ప్రతి పౌరుడికి చక్కటి సేవలు అందిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, పేదలకు గృహాలు కల్పిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్పొరేషన్ ను వ్యతిరేకిస్తే... వారిని మభ్య పెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకోవచ్చని జస్టిస్ మిశ్రా దగ్గర నుంచి లేఖను తీసుకొచ్చి ఇచ్చారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన మొదటి ఏడాదిలోనే మోసం చేయాలనే ఒక ప్రణాళికతో బ్యాంకుల నుంచి రూ.25 వేల కోట్లు రుణాలు తీసుకున్నారు. రుణాలు తిరిగి చెల్లించడానికి ఎస్క్రో అకౌంట్లు ప్రభుత్వం ప్రారంభించింది.

**రాజ్యాంగ విరుద్ధం... ఆర్థిక క్రమశిక్షణ లేదని కేంద్రం చెప్పింది**

రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ రాజ్యాంగ విరుద్ధమని, ఆర్థిక క్రమశిక్షణకు విఘాతం అని గత ఏడాది పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి ప్రకటన చేశారు. రుణాలు మంజూరు చేయడంపై బ్యాంకులను హెచ్చరించారు. అయితే అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 7 నుంచి 9 శాతం వడ్డీకి రూ.23వేల కోట్లు రుణాలు తీసుకొచ్చి

వివరాలు 4 లో ...

# దేశ పౌరులు - బాధ్యతలు

దేశానికి వెన్నుముక రైతు అయితే, దేశానికి గుండె దేశపౌరులని తెలుసుకోవాలి. దేశం అభివృద్ధి చెందటమంటే పౌరులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే. దేశపౌరులంటే ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరు. పన్నులు కట్టడం, ఓటు వెయ్యడం మాత్రం చేస్తే బాధ్యతగా వున్నట్టు కాదు. ఒక్కరోజు జేబు పైన జండా పెట్టుకుంటేనో, తల ఎత్తి జండా వందనం చేస్తేనో, దేశభక్తి గీతం వస్తే నిలబడితేనో, దేశం మీద ప్రేమ, భక్తి, గౌరవం వున్నట్టు కాదు. ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలి. బాధ్యతగా వుండాలి. అప్పుడు అభివృద్ధి ఎందుకు జరగదో చూద్దాం.

**మొదటిగా ఇంటి బాధ్యత :**

ఇల్లు, బావుంటేనే ఊరు బాగుంటుంది. ఊరు, జిల్లా, రాష్ట్రాలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అంటే బాధ్యత ఇంటి నుంచే మొదలవ్వాలి, ఇంట గెలిచి రచ్చ గెలవాలి. చదువు శ్రద్ధతో చదువుకోవాలి. సొంతకాళ్ళ మీద నిలబడాలి, మీ ఇంటికి మీరు అండగా వుండాలి. సంస్కరం, గౌరవం, దయ ఇంటి వాతావరణంలో వుండేలాగ చూడాలి, మీరు వుండాలి. మీ ఇంటిని, ఇంటి సభ్యులలో ఆత్మీయత, అనురాగం, సాటి వారికి ఆదర్శంగా నిలవాలి. అందరూ ఒక్కటే. ఏ కులమైనా, మతమైనా అనే ఆలోచన ఇంటిలోనుంచే, చిన్న వయసు నుంచి తెలిసేలాగ చెయ్యాలి. ఇంటి ఆనందం, మీ ఆనందం, మీ బాధ్యతగా తీసుకుంటే , దేశానికి మేలు చేసినట్టే.

"ఒక సత్కార్యాన్నో, ఘనకార్యన్నో, నువ్వు చెయ్యాలనుకుంటే దానికి ఎలాంటి ఫలం కలుగుతుందో అనే చింత నీకు వుండకూడదు." – స్వామి వివేకానంద

**దేహ బాధ్యత – దేహ బలం :**

ఆరోగ్యం లేని జీవితం వ్యర్థం. సాటివారికి సాయం చెయ్యాలనే కాంక్ష ఆరోగ్యమైన శరీరం వున్నవారు చెయ్యగలరు. సహజ వనరులను, ప్రకృతి పచ్చదనంలో జీవించటానికి ప్రయత్నాలు చెయ్యాలి. పోషకాలతో కూడిన ఆహారం, శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం, రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యాన్ని బాధ్యతగా చూసుకుంటే, పనిలోని శ్రమకు అలసట వుండదు . చురుకగా ఆలోచనలు చేస్తారు.మీరు ఆరోగ్యం వుంటే, ఇతరులకు ఆరోగ్యం ముఖ్యమైనది అని అందరికీ చెప్పగలుగుతారు. సంపద ఎంత సంపాదించినా, ఆరోగ్యమే మహాభాగ్యం. ఒకరికి సాయం చేస్తే వచ్చే తృప్తి నుంచి వచ్చేది ఆరోగ్యమే. మన ఆరోగ్య బాధ్యత మనం తీసుకుంటూ, ఇతరులకు ఆరోగ్యంగా వుండటానికి పౌష్టికాహారం, వాటిలో పోషకాలు, వాటివల్ల లాభాలు, శారీరక వ్యాయమాల వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ, ఆరోగ్యం ప్రథమ భాధ్యత అని తెలుకునేలాగా చెయ్యాలి. మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలి. ఆరోగ్యాన్ని నాశనం చేసే దురలవాట్లకు చేరువ కాకుండా మనల్ని మనమే నియంత్రించుకోవాలి. మన ఆరోగ్యంగా, ఉంటేనే సమాజంలో జరిగే తప్పొప్పులని ఎదురించ వచ్చు. సమస్యలకు పరిష్కారం చూడవచ్చు.

**"బుద్ధిని ఉన్నత విషయాలతో అద్వితీయమైన ఆదర్శాలతో నింపుకొండి. రేయింబవళ్ళు**
**వాటినే స్మరించండి. అప్పుడే అద్భుతాలు, అవకాశాలు సాధించగలరు."**

**మనోబలం :**

దేహబలంతో మనోబలం తోడైతే ఆదర్శాలను అశయాలను అవలీలగా సాధించగలరు. పూర్వం దేశరక్షణ కోసం ఆయుధం చేత పట్టారు. నేటి కాలంలో మనోధైర్యమే పదునైన ఆయుధం. మనోబలమే అసలైన బలం. పోరాటం చెయ్యటమంటే కత్తులతో చేసే కాలం కాదు. కానీ, ఇప్పుడు పోరాటం అంతా అంతరంగంతో చెయ్యాలి. సమస్య మీద గళం ఎత్తాలంటే ఎన్నో కత్తుల్లాంటి మాటలు గుచ్చుకుంటాయి. వాటిని తట్టుకునే శక్తిని, మనోధైర్యాన్ని సమకూర్చుకోవాలి. సమస్యకు పరిష్కారం దొరికే వరకు, పట్టుదలతో, సంకల్పం నెరవేరాలంటే మనోబలంతోనే సాధ్యం. విషయ పరిజ్ఞానం పెంచుకుని, మనోనిబ్బరంతో ఎదుటవారి వాక్దాటికి నిలబడి సమాధానం చెప్పేలాగ వుండాలి. వీలైనన్ని పుస్తకాలు చదవాలి. ప్రేరణ కలిగించే పలు కార్యక్రమాలు వీక్షించాలి. సమస్యలకు పరిష్కారం తెలిపే అంశాలను తెలుసుకొవాలి.మనోధైర్యాన్ని కొందరికైనా నింపే ప్రయత్నం చెయ్యాలి. మనసును చూపేది మాటతీరు అంటారు. అందరిలో వున్నప్పుడు ఖచ్చితంగా మాటలతో మర్యాద పలకాలి. మనోధైర్యంతో స్పందించే వారే దేశ అభివృద్ధికి సమిధలవుతారు. స్పందన ఎప్పుడూ సమస్య మీదనే చెయ్యాలి. మనోబలంతో చేసే పనులు మహత్తరమైనవి.

**"మనస్సు ఎంత స్వచ్ఛంగా వుంటే, దానిని నిగ్రహించాలంటే పవిత్ర తప్పనిసరి.**
**సంపూర్ణ మనో నిగ్రహానికి ఖచ్చితమైన నైతిక వర్తనమే సర్వస్వం."**

**సమాజంలో పాత్ర :**

ఇల్లు, శరీరం, మనసు బాగుంటే సమజానికి మనం ఇబ్బంది అవ్వము. కానీ, సమాజ పురోగతికి మన బాధ్యతగా ఏమి తీసుకోలేదని గుర్తించాలి. పక్కన నివసించే వారితో, సఖ్యతగా మెలగాలి. రోడ్లు, నీరు, కరెంటు,

## ఎడిటోరియల్

పచ్చదనం అందరితో కలిసి, అందరిని కలుపుకొని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి.సమస్యను గుర్తించడం, విధిగా ఒకటి, రెండు సార్లు ప్రయత్నించి వదిలెయ్యటం కాదు.సమస్యలు పరిష్కారం కాకపోవడానికి కారణం అదే. సమస్యను పట్టుదలతో, సహనంతో పరిష్కరించాలి. మన సమస్య కోసం మనం బాధ్యత తీసుకోకపోతే వేర్వేరు బాధ్యులు కారు. మనమే బాధితులం అవుతాం. పనిచేసే చోట జీతాల ఆరాటం కోసం మాత్రమే కాదు, హక్కుల కోసం కూడా పోరాడాలి. సంస్థల తప్పులు, లోపాలు, మోసాలు, గుర్తించాలి. ప్రశ్నించాలి...

న్యాయపరమైన చర్యలు అందరితో కలిసి ఫిర్యాదులు చెయ్యాలి. నిత్యావసర వస్తువులవస్తువుల నాణ్యతను, నిత్యం పరీక్షించడం. ప్రతి విభాగంలో, ప్రతి వస్తువు యొక్క నాణ్యత, నైపుణ్యాల లోపల మీద ప్రశ్నలు సంధించాలి. సమాజానికి సంబంధించిన పని మీతో మొదలైనా, మీరు ఒక్కరే చెయ్యాలి అనుకోకూడదు. సమాజంలో మీరు ఒంటరి కాదు. సమాజం మీ ఒక్కరిది కాదు. అందరినీ కలుపుకుంటూ అందరితో కలిసి ప్రశ్నించడం అయినా, పోరాటం అయినా చేయాలి. ఇంటి తరవాత ఇంటి చుట్టు ప్రక్కల సమస్యలు తెలుసుకోవాలి. అన్ని చెయ్యాలి అనే అవేశం కాకుండా, ఆలోచనతో ఒక్కో సమస్య తీసుకొవాలి. పెద్దవారి సలహాలు, సూచనలను తీసుకుని అధికారులను సంప్రదించి, సాను కులంగా సమస్యను తెలియజేయాలి. సఖ్యతతో కూడిన పనులు సకాలంలో చెయ్యగలరు. కొందరి యువకులను, ఉత్సాహవంతులను సంప్రదించడం, వారితో కలిసి పనులు చెయ్యాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. సాటి వారిని పాటించేలాగా సానుకూలంగా చెప్పాలి. బయట కనిపించే సమస్యలకు స్పందించడం, అయా సంస్థలకు ఫిర్యాదులు చెయ్యగలగాలి. సహచరులకు, స్నేహితులకు భాధ్యతను గుర్తుచేస్తు వుండాలి. సమాజంలో నేరుగా ముడిపడిన సమస్యలకు అందరిని కలుపు కుంటూ, కలిసి స్పందించడం చాలా ముఖ్యం. ప్రకృతి వనరులను కాపాడే ప్రయత్నాలు, వాటిపైన విశ్లేషణలు ఆవశ్యకత అవసరం. ప్రకృతిని కాపాడుకుంటే, జీవనాన్ని కాపాడినట్టే.

**సామాజిక మాధ్యమాలలో భాధ్యత :**

నేడు సామాజిక మాధ్యమం చాలా కీలకపాత్ర పోషిస్తుంది. ఇక్కడ ఎంత దుష్ప్రచారం జరుగుతుందో, అంతకన్నా ఎక్కువ మంచి విషయాలు తెలుస్తున్నాయి. సమస్యలు, ఎక్కువ విషయాలు ఇక్కడ త్వరగా తెలుసుకోవచ్చు. తీర్చే పరిష్కారాలు పొందవచ్చు. ఈ మాధ్యమం ఎంత మంచిగా ఉపయోగిస్తే, అంతా మంచి ఫలితాలు చూడగలరు. ఇక్కడ స్పందించే విధానం, విషయ జ్ఞానం వల్ల మీ మాటకు విలువ పెరుగుతుంది. ప్రత్యర్థి వ్యంగ్య వ్యాఖ్యానానికి సహనంతో కూడిన బాధ్యతాయుతమైన బాష వాడగలిగితే చాలు. అదే మీ మాటకు, వ్యక్తిత్వానికి విలువ. భాధ్యత గల పౌరుడి స్పందన. సమయాలకు పరిష్కారాలు, పరిష్కార మార్గాలు ఇక్కడ అడిగి తెలుసుకోవచ్చు. సహాయం, సానుభూతి ఇక్కడ మెండు. మాధ్యమం ఉపయోగించుకుంటూ, బయట జరిగే అన్యాయాల మీద, నాణ్యతా ప్రమాణాల మీద, హక్కుల ఉల్లంఘన మీద స్పందించటం వల్ల ఎక్కువ మందికి తక్కువ సమయంలో తెలియచేయవచ్చు. సమస్య తీవ్రత తెలియజేయవచ్చు. దుర్భాషాలకు, దూషణలకు దూరంగా వుంటూ, విషయజ్ఞానం పెంచుకోవాలి. పంచుకోవాలి. సలహాలు, సూచనలు స్వాగతించాలి. మనోబలంతో సమస్యలపై ప్రశ్నలను సంధించాలి. ఇక్కడ సన్నిహితులు, ఒకే ఊరి వారైతే, వారాంతాలు, మాసానికి ఒక్కసారి కలుసుకుని సమస్యలపై చర్చ, పరిష్కార మార్గాలు చేస్తుంటే ఎన్నో అభివృద్ధి పనులు చెయ్యగలరు.

దేశాభివృద్ధి, దేశపౌరుల ఆలోచనలు, ఆశయాలు, ఆదర్శాలతో ముడిపడి వున్నాయి.దేశ సంక్షేమం కోరుకోవడం, ఆవేదన చెందటం, అన్యాయల మీద వ్యతిరేకత చూపడం మాత్రమే కాదు. పౌరుడిగా బాధ్యతలను నిర్వహించాలి.ఇంటిని భాధ్యతగా తీసుకుంటే ఇల్లు చక్కబడుతుంది. ప్రాంతాన్ని తీసుకుంటే ప్రాంతం బాగుపడుతుంది. ప్రాంతాలు, జిల్లాలు, రాష్ట్రాల సమూహామే దేశమంటే. ఇంటి భాధ్యత ఒక్క ఇంటికి ఆనందం. దేశం బాధ్యత ఎన్నో ఇళ్ళకు అవసరం. దేశ బాధ్యత తీసుకున్న వారికి తృప్తి. అభివృద్దిలో ఎవరివంతు వారు కృషి చెయ్యాలి. దేశం అందరిదీ. బాధ్యత అందరికీ.దేశ భవిష్యత్తు మన అందరి చేతుల్లో, మనచేతిలో, నీ చేతిలో ఉంది. నీ బాధ్యత నువ్వు తీసుకో...

**చట్టాలపై బాధ్యత :**

దేశంలో చాలా సమస్యలు పరిష్కారం కాకపోవడానికి, మన చట్టాలు అమలు చెయ్యటం లో జాప్యం, చట్టాల పై అవగాహన లోపం. చట్టాలు మీద అవగాహన చదువుకున్నవారు తెచ్చుకోవాలి. చట్టాలు ప్రాముఖ్యత సాధారణ ప్రజలకు తెలియజెయ్యాలి. చట్టాలను సక్రమంగా అమలు చేసే ప్రయత్నం అందరితో కలిసి చెయ్యాలి. నేటి వ్యవస్థకు చట్టం వల్లే ఎంతో న్యాయం జరుగుతుంది. చట్టాలను సరైన విధంగా అమలు చెయ్యటంలోనే మన వ్యవస్థలో మార్పు చూడవచ్చు. మార్పు కోరుకునే ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాలి, న్యాయంగా జీవించాలి.

నిన్నుగన్న అమ్మ ఋణం, అమ్మని గన్న భరతమాత ఋణం తీర్చుకో ఓ దేశపౌరుడా..

**"లక్ష్యం పై ఉన్నంత శ్రద్ధాశక్తుల్ని లక్ష్యసాధనలో సైతం చూపించాలి. విజయ రహస్యమంతా ఇదే."**

By
బడేటి. రాధిక
ట్విట్టర్ ఐడి : @BTelugammayi



# పాఠశాలల విలీనం విద్యార్థులను కష్టాల పాలు చేస్తోంది

### దారం అనిత



**మదనపల్లి (జనస్వరం) :** చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి దారం అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం 3,4,5 తరగతుల విలీనం వల్ల విద్యార్థులు అదనంగా గదులు లేక పోవడంతో చెట్ల కింద, వరండా, రేకుల షెడ్లలో తరగతులు నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4108 ఉన్నత పాఠశాలలో 27, 770 తరగతి గదులు నిర్మించేందుకు ప్రభుత్వం పాలన అనుమతించిందని చెప్తున్నా ఇవి కాకుండా 1186 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 3300 గదుల అవసరమని పేర్కొంది. ఈ లెక్కన 31 వేలకు పైగా గదులు అవసరం అయితే ఇప్పటిదాకా గదుల నిర్మాణం, మౌలిక వసతులు కల్పన లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పాలవుతున్నారు. గతేడాది 3637 ప్రాథమిక పాఠశాలలోని మూడు నాలుగు ఐదు తరగతులను పావు కిలోమీటర్లు దూరంలోని 3,178 ఉన్నత పాఠశాలలో కలిపారు. ఈ ఏడాది కిలోమీటర్ దూరంగా నిర్ణయించి 5250 ప్రాథమిక పాఠశాల నుండి తరగతులను మ్యాపింగ్ చేశారు. వీటిలో సుమారు 500 పాఠశాలల్లో సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యేలు విన్నవించారు. కిలోమీటర్ దూరం అని పేర్కొన్న కొన్నిచోట్ల ఇంతకంటే ఎక్కువ దూరం ఉన్న మ్యాపింగ్ చేసేసారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు 12 నుండి 16 ఏళ్ల మధ్య పిల్లలకు బోధించేందుకు శిక్షణ పొంది ఉంటారు. వీరు 10 ఏళ్ల లోపు పిల్లలకు బోధించాలంటే వారి మనస్తత్వం అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. బిఈడి చేసిన వారు ప్రాథమిక తరగతులకు బోధించేందుకు బ్రిడ్జి కోర్సులు లాంటివి పూర్తి చేయాలి. చాలామందికి ఈ అర్హత లేదు. ప్రాథమిక పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతులు తరలించడంతో మిగిలే ఒకటి రెండు తరగతుల విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. వీరిలో కొందరు విద్యార్థులు ప్రైవేట్ బడుల్లో చేరుతున్నారు. ఆయా విద్యాలయాల్లో కేవలం ఐదు నుండి పదిమంది పిల్లలే మిగిలి వాటి మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. విద్యార్థులు కొన్నిచోట్ల పాఠశాలలకు వెళ్లాలంటే చెరువులు దాటి వెళ్లాల్సి ఉంది పాఠశాలకు పాఠశాలకు మధ్య చెరువులు ఉంటే విలీనం చేయకూడదన్న నిబంధనను కొన్ని పాఠశాలలో పట్టించుకోవడం లేదు. చాలా చోట్ల పిల్లలు సరైన మరుగుదొడ్లు మంచినీరు తరగతి గదుల్లో విద్యుత్తు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వం తీసుకున్న అనవసరమైన నిర్ణయంతో విద్యార్థులను ఇబ్బంది పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అగ్ని బాధిత కుటుంబానికి పరామర్శ



**పాయకరావుపేట (జనస్వరం) :** మండలంలోని పాల్మన్ పేట పంచాయతీ కొర్లయ్యపేట గ్రామాల్లో సూరడ కొండమ్మ, రాంబాబు ఇంటిలో వంట గ్యాస్ లీక్ అవడంతో మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అదే గ్రామానికి చెందిన స్థానిక జనసేన నాయకులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. గెడ్డం బుజ్జి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బుజ్జి ఆ కుటుంబానికి 5000 నగదు, మరియు 25 కేజీలు బియ్యం, నిత్యావసరకులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకటరావుకు జైలు శిక్ష వేయాలి

### దివ్యాంగ జనసైనికుడు గోగన ఆదిశేషు

**బాపట్ల (జనస్వరం) :** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గత మూడు రోజుల క్రితం మర్రిపాడు ఎస్ ఐ వెంకట్రావు ఒక దివ్యాంగులు అయినా తిరుపతిని హింసించారని అన్నారు. ఆయన మరణానికి కారణమైన ఎస్ ఐ వెంకట్రావు పైన దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని సెక్షన్ 92ఏ. ప్రకార కఠినంగా శిక్షించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. దీనితో పాటు తిరుపతి కుటుంబానికి 50 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇమ్మడి శెట్టిమురళి కృష్ణ, కంది వెంకట్ రెడ్డి, దేవి రెడ్డి శ్రీనివాసరావు, కుంట సూరయ్య తదితరులు పాల్గొన్నారు.




### మార్కాపురం - 21వ బ్లాక్

## జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం



**మార్కాపురం (జనస్వరం) :** ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం 21వ బ్లాక్ నందు ప్రజా సమస్యలపై వారి స్థానిక పరిస్థితుల దృష్ట్యా వార్డు నందు జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాధ్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు విధి, విధానాలు నిర్దేశించిన పనుల గూర్చి వివరించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాధిక్, మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఇమామ్ సాహెబ్, పట్టణ 21వ బ్లాక్ ఇంఛార్జ్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, పిచ్చయ్య, పోటు. వెంకటేశ్వర్లు, మట్టం శ్రీను, తిరుపతయ్య, జానకి రామ్, ఖాజావలి, మధు, కళ్యాణ్, శ్రీను మరియు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మార్కాపురంలో జనసేన నాయకులు పర్యటన



**మార్కాపురం, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం 21వ బ్లాక్ నందు జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై వారి స్థానిక పరిస్థితుల దృష్ట్యా వార్డు నందు పర్యటించి కార్యకర్తలకు విధి, విధానాలు నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాధిక్, మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఇమామ్ సాహెబ్, పట్టణ 21వ బ్లాక్ ఇంఛార్జ్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, పిచ్చయ్య, పోటు. వెంకటేశ్వర్లు, మట్టం శ్రీను, తిరుపతయ్య, జానకి రామ్, ఖాజావలి, మధు, కళ్యాణ్, శ్రీను, జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# నారీస్వరం

## ఓటు - మన హక్కు, మన బాధ్యత

ప్రజలు ప్రజాస్వామ్య విధానంలో ప్రభుత్వ ఏర్పాటు కొరకు రాజకీయ పార్టీల మీద తమ అభిప్రాయాన్ని ప్రత్యక్ష పద్దతిలో వ్యక్తం చేసే ప్రక్రియే ఓటింగ్. పరిపాలన చేసే రాజకీయ నాయకుడిని ఎన్నుకోవడం ద్వారా దేశ పౌరులు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియచేస్తారు. రాజకీయ పార్టీలకు చెందిన వారు ఎన్నుకోబడటం ద్వారా చట్టసభలలో సభ్యుడుగా మారి తమకు ఓటు వేసి గెలిపించిన తరుపున ప్రతినిధులుగా వ్యవరించాలి, దేశం ప్రస్తుతం నడుస్తున్న విధానంపై భవిష్యత్తులో కూడా చాలా ప్రభావం చూపుతుంది, కాబట్టి రాజకీయ వాతావరణం నిరంతరం మారుతున్న సమయంలో మనం సరైన నాయకుడిని ఎన్నుకుంటామని నిర్ధారించుకోవడానికి మన చేతిలో ఉన్న అస్త్రమే "ఓటు".

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా పనిచేస్తాయని అర్థం చేసుకోవడం ముఖ్యం. సరైన వ్యక్తులను నాయకుడిగా ఎన్నుకోకపోవడం వల్ల చాలా మంది ప్రజలు ప్రభావితం అవుతారు, సరైన వ్యక్తికి ఓటు వేయడం మన చుట్టూ ఉన్న ప్రభావాన్ని చూపుతుంది. అభివృద్ధి, ఆర్థిక భద్రత, రక్షణ, సంక్షేమం లాంటి అంశాలపై ఎక్కువ కాలం పాటు ప్రభావితం చేస్తుందని ప్రతి పౌరుడు అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజల ద్వారా మరియు ప్రజల నుంచి అనే ప్రజాస్వామ్య అర్థాన్ని ఎన్నికలు నిర్ధారిస్తాయని అర్థం చేసుకుని అవలంబిస్తే ప్రజాస్వామ్యం ప్రాణం పోసుకుంటుంది.

సొంత పరిపాలనను ఎంచుకునే స్వేచ్ఛ ప్రజాస్వామ్యం ముఖ్య లక్షణం. ఇది ప్రతి విప్లవాన్ని నిర్వచిస్తుంది. ఇది మన తరంతో సహా గత తరాలు అనుభవించిన కష్టాల ద్వారా సంపాదించిన హక్కు. ఇది ఇతర పాలనా విధానాలు కాకుండా ప్రజాస్వామ్యాన్ని గుర్తించే హక్కు. దానిని ఆదరించాలి, విస్మరించకూడదు. ప్రజాస్వామ్యంలో మన అభిప్రాయాన్ని తెలియజేయగల సులభమైన మార్గాలలో ఓటింగ్ ఒకటి. ఇది మనకి నమ్మకం గల నాయకులను ఎన్నుకునే అవకాశాన్ని ఇస్తుంది, తద్వారా మన అభివృద్ధికి వారు జవాబుదారీగా ఉంటారని విశ్వాసం కలుగుతుంది.

సామాజిక సమస్యల గురించి పెద్దగా పట్టించుకోని చాలా మంది ఓటర్లు తమ ఆర్థిక ప్రయోజనాల గురించి చాలా శ్రద్ధ వహిస్తారు. మనం ఎన్నుకునే రాజకీయ నాయకులు మనం ఎంత పన్నులు చెల్లిస్తామో, ఆ డబ్బును ఎలా ఖర్చు చేయాలో నిర్ణయిస్తారు. మనం వేసే ప్రతి ఒక ఓటు మన ఆర్థిక వెసులుబాటును చివరికి మన ఆస్తి పన్నులు లేదా అమ్మకపు పన్నులు పెరుగుతాయో లేదో నిర్ణయిస్తాయి. ఆరోగ్య సంరక్షణ, సామాజిక భద్రత మరియు రక్షణ వ్యయం మన ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా ప్రభావం చూపే అంశాలు. ఈ డబ్బై ఐదేళ్ల స్వాతంత్ర్యం ఎందరో త్యాగధనుల ఫలం, దేశం కోసం తనువు, మనసు సర్వం త్యాగం చేసిన ఎందరో పుణ్యమూర్తుల నిష్కామ త్యాగం. దానికి మనం కృతజ్ఞత చూపాల్సింది కేవలం ఓటు అనే ఒక అస్త్రంతో మాత్రమే.

మహిళలు, మైనారిటీలు, బలవంతులు, బలహీనులు అంటూ తేడా లేని సరైన హక్కు ఓటు. సామన్యుడికి ఓటు హక్కు కల్పించడం కోసం పోరాడుతూ ఎందరో సైనికులు, పౌర హక్కుల కార్యకర్తలు మరణించారు. మన పౌర బాధ్యతను నిర్వర్తించడానికి మనం వారికి రుణపడి ఉంటాము. ఎందరో సైనికులు ఇప్పటికీ యుద్ధాల్లో పోరాడుతూ మరణిస్తున్నారు. మనం అంగీకరించే సైనిక నిర్ణయాలు తీసుకునే నాయకులను ఎన్నుకోవడానికి ఓటు వేయండి. భారత దేశం యొక్క భవిష్యత్తు సామర్థ్యానికి ఓటు వేయడం ముఖ్యం. ఈరోజు మీరు వేసిన బ్యాలెట్‌లు మన పిల్లలు వారి తర్వాత వచ్చే అన్ని తరాల వారిపై ప్రభావం చూపుతుంది. వారు నివసించే ప్రపంచాన్ని మెరుగుపరచడానికి ఓటు దోహదపడుతుంది.

మన రాజ్యాంగం మన నాయకులను మరియు ప్రతినిధులను ఎన్నుకునే విధానంలో మార్పుకు అవకాశం కల్పిస్తుంది. కానీ కొన్ని ప్రాథమిక హక్కులు రాజ్యాంగంలో వ్రాయబడ్డాయి మరియు ఈ సువిశాల, సుసంపన్న భారత దేశం అభివృద్ధి చెందుతున్నంత కాలం, ఈ హక్కు తీసివేయబడదు. రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులలో ఓటు హక్కు ఒకటి. అది పెద్ద విషయంగా అనిపించకపోవచ్చు, కానీ అది చాలా ముఖ్యమైన హక్కు–మనం దాన్ని ఉపయోగిస్తేనే దేశానికి ప్రధాని ఎంత ముఖ్యమో ఓటు కూడా అంతే ముఖ్యం. మనం ఓటు వేయకపోతే, ప్రజాస్వామ్య ప్రక్రియలో పూర్తిగా విస్మరించినట్టు, ప్రశ్నించే హక్కును కోల్పోయినట్లు, మనం ఓటు వేస్తేనే, మన దేశ , రాష్ట్ర పురోగతిలో అడుగడుగునా అడుగు వేస్తున్నట్లు, భాగస్వాములు అయినట్టు.

**"ఓటు కేవలం బాధ్యత మాత్రమే కాదు, అది మన కర్తవ్యం."**

**– టీం నారీస్వరం**

# ఏపీఎస్డీసీ ద్వారా తీసుకొచ్చిన అప్పుల్లో రూ.6 వేల కోట్లు ఎవరి అభివృద్ధి కోసం ఎటు మళ్లించారు?

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమ పథకాలకు మళ్లించింది. అభివృద్ధి, మౌలిక సదుపాయలకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. కార్పొరేషన్ మొదలుపెట్టినపుడు ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలు ఏంటి? ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి ఇప్పుడు భవిష్యత్తులో వచ్చే ఆదాయాన్ని కూడా గ్యారెంటీలుగా చూపించి అప్పులు తెస్తున్నారు. కేవలం నాలుగు నెలల్లో రూ.41 వేల కోట్లు అప్పులు తీసుకొచ్చారు.

**మద్యం అమ్మకాలు ఏడాదికి రూ.25 వేల కోట్లు**

గతంతో పోలిస్తే మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో ఏడాదికి రూ. 25 వేల కోట్లు చొప్పున మద్యం అమ్మకాలు జరిగాయి. దీనిపై రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం కోట్లలో ఉంది. ఈ ఆదాయం ఎక్కడికి పోతోంది? మ్యానిఫెస్టోనే మాకు భగవద్గీత, బైబుల్, ఖురాన్ అని చెప్పారు. అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాకే మళ్లీ ఓటు అడుగుతామన్నారు. ఇప్పుడు రాష్ట్ర కేబినెట్ మంత్రే మద్యపాన నిషేధం హామీను అసలు మ్యానిఫెస్టోలోనే పెట్టలేదని అంటుంటే ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదు. మీరు బైబిల్, భగవద్గీత, ఖురాన్ అనుకొనే మ్యానిఫెస్టో మీ దగ్గర లేకపోతే ఆ కాపీలు పంపుతాం. చదువుకోండి. అప్పులు తెచ్చి ఆసుపత్రులు, స్కూళ్లు కడతామని చెప్పారు. అవి లేవుగానీ కొత్త బార్లు మాత్రం వచ్చాయి. మద్యంపై ఆదాయాన్ని పెంచుకోవడానికి తాజాగా మరో 840 బార్లకు లైసెన్సులు ఇచ్చారు. ప్రతి జిల్లాలో గత ఏడాది కంటే ఈ ఏడాది 40 శాతం మద్యం అమ్మకాలు పెరిగాయి. కొన్ని జిల్లాల్లో 70శాతం వరకూ ఆదాయం పెరిగింది. మద్యం డిపోలు, వాటిలోని నిల్వలు, వ్యాపారం, సరఫరాదారులతో కుదిరిన ఒప్పందాలు వీటన్నింటినీ ఏపీ స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ కు బదలాయించి రాబోయే కొన్నేళ్లపాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని హామీగా చూపించి రూ.40 వేల కోట్లు రుణాలు తీసుకునేందుకు ప్రణాళికలు రచిస్తోంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయం ఎక్కడికిపోతుందో ప్రభుత్వం చెప్పాలి. వేల కోట్లు ఆదాయం వస్తున్నా ఎందుకు అభివృద్ధి చేయడం లేదో ప్రజలకు వివరించాలి. కనీసం రోడ్లు ఎందుకు వేయలేదు? పరిశ్రమలు స్థాపించి ఉపాధి ఎందుకు కల్పించలేదో ప్రజలకు వివరించాలి. ప్రతి పేదవాడికి ఇళ్లు అని చెప్పి ప్రారంభించిన జగనన్న కాలనీల్లో వేలకోట్లు అవినీతి జరిగింది.

**జగన్ వ్యక్తిగత ఇష్టానికి తగ్గట్టే నిధుల కేటాయింపు**

పాలకులు దురాలోచలతో కాకుండా దూర ఆలోచనతో పనిచేయాలి. కేంద్ర పెద్దలు కూడా ఏపీ అప్పుల విషయంలో స్పందించాలి. బటన్ నొక్కి అన్నీ చేస్తున్నాం అని జగన్ చెబుతున్నారు. ఆ డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయో ప్రజలకు వివరించాలి. ఏ బడ్జెట్ లో అయినా.... ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో జగన్ వ్యక్తిగత ప్రాధాన్యతను బట్టి నిధులు ఇచ్చారు. ఆర్.బి.ఐ గైడ్ లైన్స్ ఇచ్చినా పట్టించుకోవడం లేదు. ఏ రాష్ట్రానికైనా సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ఎంతో అవసరం. భవిష్యత్తులో ఏపీలో చాలా గడ్డు పరిస్థితులు రానున్నాయి. ప్రజలు కూడా ఒకసారి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాల పై ఆలోచన చేయాలి. కేంద్రం ఏ నిర్ణయం చేసినా... జగన్ ఒక్క మాట కూడా అనలేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో పవన్ కళ్యాణ్ కేంద్రం నిర్ణయం సరి కాదని గళమెత్తారు. ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరిగే అంశాల పై జనసేన స్పందిస్తుంది. మా ఒత్తిడి వల్లే ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ పనులు ఆగాయి. అమరావతి అభివృద్ధి, పోలవరం విషయాల పై కూడా పవన్ కళ్యాణ్ కేంద్ర పెద్దలతో మాట్లాడారు.

**కడప జిల్లాలో తదుపరి జనసేన కౌలు రైతుల భరోసా యాత్ర**

రైతుల ఆత్మహత్యల వివరాలను గత రెండేళ్లుగా కేంద్ర క్రైమ్ రికార్డ్స్ బ్యూరోకి రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదు. కావాలనే రైతుల ఆత్మహత్యలను దాచి పెడుతున్నారు. కడప జిల్లాలో ముందుగా అనుకున్న దాని కంటే గత మూడేళ్లలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. తాజాగా మాకు అందిన లెక్కల ప్రకారం కడప జిల్లా మొత్తం మీద 167 మంది కౌలు రైతులు గత మూడేళ్లలో వివిధ కారణాలరీత్యా బలవన్మరణానికి పాల్పడ్డారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలోనే 41 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాజాగా వచ్చిన లెక్కలు చూసి మాకే చాలా ఆవేదన కలిగింది. త్వరలోనే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలుసుకొని వారికి ఆర్థిక సాయం చేయడంతో పాటు, వారి కుటుంబాలకు అండగా నిలబడి భరోసా నింపుతారని" తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, పెదపూడి విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, టేతపూడి విజయ్ శేఖర్ పాల్గొన్నారు.

## ఎచ్చెర్లలో పవనన్న - ప్రజాబాట కార్యక్రమం



**ఎచ్చెర్ల, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం చిల్లపేటరాజాం పంచాయతీ బోడ్డపాడు గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్ కరిమజ్జి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా 97వ రోజు బోడ్డపాడు గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలను అలాగే మేనిఫెస్టో వివరించడం జరిగింది. రాష్ట్రానికి రాజధాని లేదు. రాష్ట్రంలో జాబులు కల్పించలేకపోవడం వల్ల రోజురోజుకీ నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. యువత అందరకి కూడా జాబులు రావాలి. మన రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించి గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి, జనసేన పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం పంచాయతీ జనసేన పార్టీ యంపిటిసి అభ్యర్థి పోట్నూరు.లక్ష్మునాయుడు పవనన్న ప్రజాబాట తాము ప్రారంభించిన ప్రజలనుండి అపూర్వమైన స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇచ్చాం అని ఓటేసిన వారెవరూ ఈసారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ధన్యవాదాములు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.

## పార్కింగ్ సదుపాయం కల్పించండి



**కదిరి, (జనస్వరం) :** శ్రీమద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం నిత్యం వందల సంఖ్యలో కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి భక్తులు వాహనాల్లో వస్తుంటారు. వారికి సరైన పార్కింగ్ సదుపాయం కల్పించకుండా వాహనదారుల దగ్గర నుంచి పార్కింగ్ డబ్బులు వసూలు చేసుకుంటూ స్థానికంగా నివసిస్తున్న ఇండ్ల దగ్గర వాహనాలు నిలపడం వల్ల స్థానికులు దర్శనం కోసం వచ్చే భక్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. టెండర్ పాడుకొన్న ప్రైవేటు వ్యక్తులు వాహనాలు కేటాయించిన నిర్దిష్ట ప్రాంతంలో కాకుండా మునిసి పాలిటీ ప్రాంతంలో నిలిపిన వాహనాలకు సైతం పార్కింగ్ రుసుము వసూలు చేస్తున్నారు. స్థానికులు ప్రశ్నిస్తుంటే వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడి రాకపోకలకు ఆటంకం కలుగుతుందని శ్రీవారి దర్శనార్థం వాహనాల్లో వచ్చే భక్తులకు సరైన పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి వీధుల్లో ఇండ్ల ముందు వాహనాలు నిలపకుండా తగు చర్యలు తీసుకోవాలని కదిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆలయ %జు.నా% కి జనసేన పార్టీ తర్పున ఒక వినతి పత్రాన్ని అందించారు. అంతే కాకుండా స్వామి వారి వెనుక వైపు ఉన్న ద్వారం గురించి, కోనేరు అభివృద్ధి పనుల గురించి, గోశాల ఏర్పాటు గురించి శ్రీవారికి ప్రతి సంవత్సరం చింతపూల తిరునాళ్ళ ఉట్టి దగ్గర ఉన్న కుంతీ తీర్థం అభివృద్ధి పనుల గురించి,ముత్యాల చెరువు దగ్గర ఉన్న పాల భావికి కంచే ఏర్పాటు చేసి రక్షణ కల్పించండి అని ఈఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షులు కాయల చలపతి, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ పొరకల రాజేంద్ర ప్రసాద్, మండల నాయకులు భూక్య రవీంద్ర నాయక్, కిన్నెర మహేష్, అంజిబాబు, మోహన్, గణేష్, కమ్మగిరి దివాకర్ పాల్గొన్నారు.

## 95 వేల మంది పెన్షన్లు తీసివేసిన ఘనత జగన్‌ది



**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి రాగానే కాంట్రాక్ట్ ఓట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మిట్ చేస్తానని ఇంతవరకు కూడా చేయలేదు. ఆ ఉద్యోగాలు చేస్తున్న వారి ఇంటిలో గ్రామస్థాయిలో 10.000 జీతము. పట్టణ పరిధిలోని 12,000 జీతాలు తీసుకుంటున్న వారి కుటుంబాలలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఈ నెలలో 95 వేల మంది పెన్షన్ లు తీసి వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే కాంట్రాక్ట్ ఓట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలి వారి ఒక కుటుంబంలో దివ్యాంగులు, వృద్ధుల, వితంతువులు, తీసివేసిన పెన్షన్ వెంటనే ఇవ్వాలని జనసేనపార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంట నాగమల్లేశ్వర రావు, షేక్ సుభాని, దేవి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ గ్రామ కమిటీలు



**రాజోలు, (జనస్వరం) :** జనసేన నాయకుడు, రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు ఆధ్వర్యంలో రాజోలు మండలంలోని చింతలపల్లి గ్రామ జనసేన పార్టీ గ్రామ కమిటీ ఎంపిక శనివారం జరిగింది. చింతలపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడిగా గనసాల రామరాజు, ఉపాధ్యక్షులుగా కడలి జగదీష్, మార్లపూడి మధు ఎంపికయ్యారు. అలాగే మరో పన్నెండు మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు మాట్లాడుతూ రాజోలు మండలంలో అన్నీ గ్రామాల్లో జనసేన పార్టీ ని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ సారధ్యంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని ఇంటిపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిప్పళ్ల లక్ష్మణరావు, రుద్ర సత్యనారాయణ, కోళ్ల వేణు, గురుజు జగదీష్, కోళ్ల సత్తిబాబు, గనసాల బాలాజీ, రుద్ర ఏడుకొండలు, సాధనాల సూరిబాబు, పలివెల రమేష్, అద్దేపల్లి గోపి, పంగం తాతాజీ, కటికిరెడ్డి శివ, మద్దాల రాంకి, బెల్లంకొండ నాగబాబు, పిప్పలా వెంకన్న బాబు,గుండాబత్తుల చిన్న, దొండపాటి ఆనందకుమార్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా 51వ డివిజన్లో మొదలైన పవనన్న ప్రజాబాట



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవన న్న ప్రజాబాట నిర్విరామంగా 80 రోజులు పూర్తి చేసుకుంది. నేడు 81వ రోజున 51వ డివిజన్ కపాడిపాళెం ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ప్రారంభించారు. స్థానిక జనసేన నాయకులు కాయల వరప్రసాద్ ఆధ్వర్యంలో వందలాది మంది కార్య కర్తలు కోలాహలంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ 80 రోజుల క్రితం ప్రారంభమైన పవనన్న ప్రజాబాట నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 3, 4, 5, 39, 40 మొత్తం ఐదు డివిజన్లలో ఏ ఒక్క ఇంటిని కూడా విస్మరించకుండా, ఐదో అంతస్తులోని కుటుంబాలను కూడా పలుకరిస్తూ సాగిందన్నారు. ప్రజలందరూ అపూర్వంగా ఆదరిస్తున్నారని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని, వారి ఆదరాభిమానాలతో రెట్టింపు ఉత్సాహంతో ప్రజాబాటని నిర్వహిస్తున్నా మని అన్నారు. ఒక్కో డివిజన్లో మొత్తం అన్ని ఇళ్ళకు తిరిగి సమస్యలను అధ్యయనం చేయడానికి 15 రోజుల నుండి 20 రోజుల వరకు పడుతోందని, ఇప్పుడు ప్రారంభించిన 51వ డివిజన్లో కూడా సుమారు రెండు వారాలకు పైగానే పట్టొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు



**ఆమదాలవలస, (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్(ఎంపీటీసీ) ఆధ్వర్యంలో జనంతో – జనసేన కార్యక్ర మంలో భాగంగా ఐదవ రోజు రామన్నపేట గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేదు. రాష్ట్రంలో జాబులు కల్పించలేకపోవడం వల్ల రోజురోజుకీ నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. యువత అందరకి కూడా జాబులు రావాలి, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించి గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ధూబా సంఘం నాయుడు, సేపన రమేశ్, కొత్తకోట శ్రీను, అనిల్ జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ధన్యవాదాములు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.

# మద్యపాన నిషేధం ఏమైంది ముఖ్యమంత్రి గారూ!

## ప్రకాశం జిల్లా జనసేన వీరమహిళలు

**ప్రకాశం, (జనస్వరం) :** ప్రస్తుత రాష్ట్ర సీఎం జగన్ రెడ్డి, నాడు ప్రతిపక్ష నేతగా ఉంటూ.. పాదయాత్ర చేసి మరీ మద్యపాన నిషేదం చేస్తానని చెప్పి గద్దెన ఎక్కిన తరువాత ఆడపడుచులను దగా చేసిన ఏకైక సీఎం జగన్ రెడ్డి వైఖరికి నిరసనగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాల మేరకు సోమవారం ప్రకాశం జిల్లా జనసేన పార్టీ వీర మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ మద్యం నిషేదం పేరు చెప్పి ఓట్లు దండుకున్న ముఖ్యమంత్రి ఈ రోజు అదే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. దశల వారీగా మద్యం నిషేధం అంటూ ప్రతి ఎన్నికల సభలోనూ ఆడపడుచులకు మాయ మాటలు చెప్పిన సీఎం దశల వారీగా మద్యం ఆదాయం పెంచుకునే కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. దీనిలో భాగంగా తాజాగా 840 బార్లకు రాష్ట్రంలో లైసెన్సులు ఇచ్చేందుకు తాజాగా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అంటే నగరాలు, పట్టణాల్లో ఇప్పుడున్న బార్ల సంఖ్య దాదాపు రెట్టింపు చేసి తద్వారా మరింత ఆదాయాన్ని పెంచుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తోంది. దేశంలో ఎక్కడా లేని అనామయ కంపెనీల పేరుతో వ్యాపారం చేస్తోంది. తన వారి పేరు మీద డిస్టలరీలకు మద్యం ఆర్డర్లు పెట్టి పేదోడి రక్తాన్ని పెద్దలకు దాసోహం చేస్తోంది. మద్యంలో అత్యంత ప్రమాదకర విష పదార్థాలు ఉన్నాయని, అవి ప్రాణానికి కూడా ప్రమాదమని ఒక పక్క నిపుణులు, వైద్య మేధావులు చెబుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తను అనుకున్న వారీ డిస్టలరీలకు ఏడాదికి రూ. 1500 కోట్ల నుంచి రూ.2500 కోట్ల మద్యం ఆదాయాం తెచ్చి పెట్టే ఆర్డర్లు ఇస్తోంది. విష పదార్థాలను నిండిన మద్యం తాగి గత అయిదేళ్ళలో 5000 మంది మృతి చెందారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆడపడుచులకు అన్నగా ఉంటానని నమ్మించి%ొా%. ఓట్లు దండుకున్న ఈ ముఖ్యమంత్రి ఇప్పుడు వారిని అనాధలను చేస్తున్నారని అన్నారు. మద్య నిషేదం చేస్తాను అన్న హామిని ఇప్పటికైనా నిలబెట్టుకోవాలని లేని పక్షంలో జనసేన వీర మహిళల ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



**ఎక్సైస్ శాఖను ఓ వ్యూహం ప్రకారమే పూర్తిగా కుంటిదాన్ని చేశారు**

**– దర్శి ఇంచార్జ్ బోటుకు రమేష్ బాబు**

అనంతరం ఈ సందర్భంగా దర్శి ఇన్‌చార్జ్ బొటుకు రమేష్ బాబు మాట్లాడుతూ ఎక్సైస్ శాఖను ఓ వ్యూహం ప్రకారం పూర్తిగా కుంటిదాన్ని చేసి.. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అంటూ పక్కన పడేశారు. తాజాగా గత మూడేళ్ళలో సుమారు రూ.25 వేలకోట్లు మద్యం ఆదాయం అర్జించిన రాష్ట్ర ప్రభుత్వం వచ్చే రెండేళ్ళలో మరో రూ. 30 వలే కోట్లను సంపాదించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. దీనిలో భాగంగా మళ్ళీ మద్యం అమ్మకాల్లో సరికొత్త సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే మద్యం ఆదాయాం చూపి బాండ్లను అమ్మి రూ.8 వేల కోట్లు తెచ్చుకున్న ప్రభుత్వం%ొా% ఇప్పట్లో మద్య నిషేధం మాటే లేదని చెప్పకనే చెప్పింది. ఇంకా ఎందరి జీవితాలను మద్యం మహమ్మారికి ఈ ముఖ్యమంత్రి అప్పగిస్తాడో అర్థం కాని పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోంది అని అన్నారు.

**సామాన్య కుటుంబాలు చిన్నాభిన్నం**

**– కందుకూరు ఇన్‌చార్జ్ పులి మల్లిఖార్జున**

తదుపరి కందుకూరు ఇన్ చార్జ్ పులి మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్రానికి వివిధ కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించాల్సిన ముఖ్యమంత్రి అవి పరిశ్రమలు తేకుండా వివిధ బ్రాండ్లు మాత్రము తెచ్చి సామాన్య కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాడు. మద్యం ఆదాయం ద్వారా వచ్చిన డబ్బును తన ఓటు బ్యాంకు కోసం ఉపయోగించుకుంటూ ప్రజల ఆరోగ్యం ఏమైపోతుందో అని ఆలోచించకుండా ఉండే ఏకైక ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి. ఇప్పటికైనా మద్య నిషేదం చేస్తానని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలియజేశారు.

**ధనార్జనే ధ్యేయంగా కల్తీ మద్యం అమ్ముకునే ఏకైక ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి**

**– ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి**

క్రిష్ణా, పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి మాట్లాడుతూ పాదయాత్రలో మద్య నిషేదం చేస్తానని చెప్పిన హామిని మరచి ధనార్జనే ధ్యేయంగా కల్తీ మద్యం అమ్ముకునే ఏకైక ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి అని, ఆడపడుచులకు రక్షణ కల్పించలేని ముఖ్యమంత్రి ఉండటం మన దౌర్భాగ్యం అని, ఇప్పటికైనా మద్య నిషేదం చేస్తానని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో మా వీర మహిళలందరూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని తెలియజేశారు.

**అన్నొస్తే మంచిరోజులు వస్తాయన్నారు**

**– కాని మంచి బ్రాండ్లతో కూడిన మూత్రం తెచ్చారు**

ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి పల్లా ప్రమీళ మాట్లాడుతూ అన్నొస్తే మంచిరోజులు వస్తాయని చెప్పిన ఈ ముఖ్యమంత్రి మంచి రోజులు అయితే రాలేదు కాని మంచి బ్రాండ్లు మాత్రము వచ్చాయని దేశంలో కనివిని ఎరుగని బ్రాండ్లు ఉన్న ఏకైక రాష్ట్రం మనది అని ఆ ఘనత సాధించిన ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి అని అన్నారు. యువతకు ఉపాధి కల్పించలేని ఈ ముఖ్య మంత్రి, ఆడపడుచులకు రక్షణ కల్పించలేని ఈ ముఖ్యమంత్రి, రైతన్నకు భరోసా ఇవ్వలేని ఈ ముఖ్యమంత్రిని రానున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు మాత్రము మీ ప్రభుత్వాన్ని బంగాళా ఖాతంలో కలిపి మీకు విశ్రాంతి మాత్రము ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్. ఒంగోలు నగర అధ్యక్షులు మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, శివరాం ప్రసాద్, రహిముల్లా, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు దొరసాని నాయుడు, కొత్తపట్న మండల అధ్యక్షులు నున్నా జానకి రామ్,ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శులు కందుకూరి వాసు, దండే అనీల్, ఆర్.కె నాయుడు ముత్యాలు, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు హనుమంతరావు, గోవింద్ కోమలి, వెంప నరేంద్ర, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉషా, తన్నీరు ఉష, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి శైలజ, 21వ డివిజన్ అధ్యక్షులు వాసుకి నాయుడు, 3వ డివిజన్ అధ్యక్షులు ముంతాజ్, 25వ డివిజన్ అధ్యక్షులు పోకల నరేంద్ర, 1వ డివిజన్ అధ్యక్షులు విప్పర్ల హర్ష, 19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీను,49వ డివిజన్ అధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, 41,42వ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ పవన్, చల్లా క్రిష్ణ, దర్శి మండల కమిటీ అధ్యక్షురాలు భూలక్ష్మి,జనసేన వీర మహిళలు కోసూరి శిరీష, కళ్యాణి, శ్రీమతి కాల్వా లక్ష్మి,సముద్రాల జగదీశ్వరి, అన్నపూర్ణ, అరుణ, మహాలక్ష్మి, అంజమ్మ, వాణి, మాధవి, మండల అధ్యక్షులు ఒంగోలు నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలి కలెక్టర్‌కి వినతిపత్రం అందించిన జనసేన నాయకులు

**గజపతినగరం (జనస్వరం) :** జనసేన పార్టీ గజపతి నగరం నియోజకవర్గం, నాయకులు మర్రాపు సురేష్ ఆదేశాల మేరకు, కలెక్టర్ కార్యాలయంలో గజపతి నగరం నియోజకవర్గ కెంగువ గ్రామంలో పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా, గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించారు. ఆ సమస్యలు పరిష్కరించే దిశగా ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఆదాడ మోహన రావు, లాలి శెట్టి రవితేజ, రవికుమార్ మిడతాన, గజపతినగరం నాయకులు పెనుమజ్జి ఆదినారాయణ, చింత నారాయణరావు పాల్గొన్నారు.



## మైలవరంలో జనసేనపార్టీ రచ్చబండ



**మైలవరం, (జనస్వరం) :** జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పుల్లూరు గ్రామపంచాయతీ లోని దాసుళ్లపాలెం, బాడవ, కొత్తగూడెం గ్రామాలలో రచ్చ బండ కార్యక్రమా లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇంఛార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ గ్రామ గ్రామాన బలపడుతుందని, ప్రజలంతా ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన పార్టీకి ఓటు వేయాలని ఎదురుచూస్తున్నారని 2024 ఎన్నికల్లో జనసేన గెలుపే లక్ష్యంగా మీరంతా మద్దతు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ రోజుల్లో ఏ రాజకీయ నాయకుడు కూడా తన సొంత కష్టార్జితాన్ని డబ్బును పలు సేవా కార్యక్రమాలు ఉపయోగించటం లేదని, అలాంటిది పవన్ కళ్యాణ్ కౌలు రైతులను దృష్టిలో ఉంచుకొని ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున 30 కోట్ల రూపాయలతో మూడు వేల మంది కౌలు రైతులు తన సొంత డబ్బులు ఇస్తున్నారని, ఇలాంటి నిజాయితీగల నాయకులను ప్రజలు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఈ ఆంధ్ర ప్రదేశ్ కేవలం రెండు కుటుంబాలకు పరిమితం అయిపోయింది అని,అభివృద్ధి అనగారిపోయిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ జనసేనపార్టీ గ్రామస్థాయిలో బలపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు పలు సమస్యలను గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. జనసేనపార్టీ మీకు అండగా ఉంటుందని,సమస్యలపైన పోరాటమే జనసేన ఎజెండా అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి కుమారి, జనసేనపార్టీ మైలవరం మండల ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు, పడిగెల ఉదయ్ మండల నాయకులు ఈతకొట్టు నాని, ఆనం విజయ్ కుమార్, మల్లారపు దుర్గాప్రసాద్, పార్టీ ఆఫీస్ మేనేజర్ దొండా రమేష్ బాబాయ్, స్థానిక నాయకులు, జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కదిరి నియోజకవర్గంలో పార్టీలోకి యువత చేరికలు



**కదిరి (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజాసమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై నల్లచెరువు మండలం బాలేపల్లి తాండా నుంచి 20 మంది యువకులు ఇంచార్జ్ భైరవప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. భైరవప్రసాద్ మాట్లాడుతూఈ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను, నిరుద్యోగులను మోసం చేస్తూ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఇప్పుడున్న పరిస్థితిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యగలిగిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని భావించి మార్పు దిశగా అడుగులు వేస్తూ జనసేన పార్టీలో చేరికలు జరుగుతున్నాయి. మొద్దు నిద్ర పోతున్న ఈ ముఖ్యమంత్రి ప్రజా సమస్యలు గాలికి వదిలి విచ్చలవిడిగా అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడు. ఎన్నికలకు ముందు నోటికి వచ్చిన హామీలు గుప్పిస్తూ అధికారంలోకి రాగానే మెలికలు పెడుతూ నాటకాలు ఆడుతున్నాడు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తాం అని ఉద్యోగులను, ప్రతి సంవత్సరం డీఎస్సీ, లక్షల్లో ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను, బడికి పంపితే ప్రతి ఒక్కరికీ అమ్మవడి అని, మద్యపాన నిషేదం, ఇంటింటికీ రేషన్ అని,ప్రత్యేక హెూదా పేరుతో మేధావులను, పెళ్లి కానుకగా లక్ష రూపాయలు ముస్లింలకు ఇస్తానని, 15000 రూపాయలు రైతు భరోసాగా ఆసరా కల్పిస్తానని ఇలా ప్రతి ఒక్కరినీ మోసం చేసి అధికారంలోకి వచ్చారు. జగన్ రెడ్డి మీద రాష్ట్ర ప్రజల్లో అసహనం మొదలైంది. రాబోయే ఎన్నికల్లో ఈ తుగ్లక్ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, గాండ్లపెంట మండల నాయకులు భూక్యా రవీందర్ నాయక్, లాయర్ రవి పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ళు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలి

## జనసేన నాయకులు శివ రామకృష్ణ



**నూజివీడు, (జనస్వరం) :** టిడ్కో ఇళ్ళు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలనీ జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు. శివ రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నూజీవీడు మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కమీషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ 90% పూర్తి అయిన టిడ్కో ఇళ్ళు, మిగిలినవి కూడా పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. లబ్ధిదారులు అప్పులు తెచ్చి కట్టి ఈరోజు వడ్డీలు కట్టలేక అప్పుల ఊబిలో కూరుకుపోయారని అన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తామని హామీలు ఇచ్చి ఈరోజు వాళ్ళు అద్దె ఇళ్లలో ఉంటే ప్రభుత్వం పట్టుకోవడం లేదన్నారు. ఇటు ప్రభుత్వం ఇచ్చే స్థలాలు రాక అట్టు టిడ్కో ఇళ్ళు రాక నానా ఇబందులకు లబ్ధిదారులు గురువుతున్నారు అని విన్నవించారు. దీని పైన స్పందించి డిసెంబర్ కల్లా టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి లబ్ధిదారులు అప్పగిస్తామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు పట్టించుకోని ప్రభుత్వం

## శృంగవరపుకోట జనసేన నాయకులు

**శృంగవరపుకోట (జనస్వరం) :** ఎస్ కోట నియోజకవర్గం వేపాడ మండలంలో సోంపురం గ్రామం నుండి దబ్బిరాజుపేట జాకీరు గ్రామంలో రోడ్డుకి ఎక్కువగా చెట్ల కొమ్మలు మలుపు రోడ్లు ఉండటం వలన దారుణంగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గ్రహించిన శృంగవరపుకోట జనసేన నాయకులు, మండల నాయకులు సుంకర అప్పారావు, జొన్న పెల్లి సత్తిబాబు కలసి జెసిబితో తుప్పలు కొట్టించారు. ముఖ్య అతిధులుగా ఈ కార్యక్రమా నికి వచ్చిన సత్యనారాయణ, కొత్తవలస మండల నాయకులు గొరపల్లి రవి, ఎం శ్రీను, పిల్లా రామదుర్గ, వేపాడ జనసైనికులు సలాది శేఖర్, ఏడువాక రాజు, సలాది నరేంద్ర, పెంటపల్లి బుజ్జి, కోట్ని కుమార్, రాపర్తి రాజు, బుదిరెడ్డి ఎర్నిబాబు, పవన్, అలమండ రాంబాబు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.



# నెల్లూరు సిటీలో జనసేన పార్టీ గెలుపు తథ్యం

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట నిర్విరామంగా 77వ రోజున 40వ డివిజన్ మూలాపేటలోని కోనేటిమిట్ట, కోనేరు ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాటలో భాగంగా మైపాడు రోడ్డుకి అనుసంధానంగా ఉన్న 3, 4, 5 డివిజన్లను పూర్తి చేసి మూలాపేట ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న 39, 40 డివిజన్ల పర్యటనలో ప్రజాస్పందన ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు.



ముఖ్యంగా మూలపేటలోని అనేక ఇళ్ళలో ప్రజలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని తమ ఇంటి సొంత బిడ్డగా భావిస్తున్నారని, వారి ఆప్యాయతను తమపై చూపిస్తున్నారని అన్నారు. ప్రజాబాటలో భాగంగా పలు వీధి కూడళ్ళలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాల గురించి తాము మాట్లాడుతుంటే అదంతా విని, మరుసటి రోజున ఏఏ అంశాలు మాట్లాడాలో ప్రజలే తమకు వివరిస్తున్నారని, ప్రజలు వైసీపీ ప్రభుత్వ మోసపూరిత తీరుపై విసిగి పోయారని కేతంరెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్ నిజాయితీని, పవనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే ఆకాంక్ష, నియోజకవర్గంలో ప్రజాసమస్యలపై తమ పోరాట పటిమను ప్రజలందరూ గుర్తించి ఆశీర్వదిస్తున్నారని, రేపటి రోజున ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగినా, పొత్తులు ఉన్నా లేకున్నా, నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపుని ఆపడం ఎవ్వరి తరం కాదని కేతం రెడ్డి వినోద్ రెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ వీధుల్లో పడకేసిన పారిశుధ్యం

## ఎమ్మిగనూరు జనసేన నాయకులు



**ఎమ్మిగనూరు (జనస్వరం) :** గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా పల్లెల్లో ప్రగతి పడకేసిందని ప్రధాన వీధుల్లో రోడ్లు, డ్రైనేజి అస్తవ్యస్తంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మిగనూరు జనసేన నాయకులు అన్నారు. ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, ఖాసీం సాహెబ్, మాలిక్, ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోనెగండ్ల లోని చాకలి వీధి, ఉప్పర వీధి, దనుబండ వీధుల్లో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సి సి రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో మురుగు కాల్వల్లో ప్రవహించే నీరు ప్రధాన రహదారుల మీదకు వచ్చి నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమల బెడద కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని మలేరియా డెంగ్యూ, లాంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం వుందన్నారు. పల్లెల్లో అభివృద్ధి జాడనే లేదని త్రాగునీటి కష్టాలు డ్రైనేజి సమస్యలు నిత్యం ప్రజలను వేధిస్తున్న ప్రధాన సమస్యలని హామీలు ఇచ్చి విస్మరించిన నాయకులకు వచ్చే ఎన్నికల్లో ఇంటింటికి ఓటుకోసం వస్తే ప్రజలు గట్టిగానే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై పాలకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మాబాష, రవి కుమార్,ఉపేంద్ర, మధు, శంకర్, అలీ బాషా,సుబాన్, మునాఫ్, సాధిక్, వెంకటేష్, రంగముని, వీరేష్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# జీ+3 నిర్మాణంతో ప్రజాధనాన్ని వృధా

## లక్ష్మణ కుటాల

**కదిరి (జనస్వరం) :** పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన మంత్రి ఆశాస్ యోజన కింద నిర్మించిన జీ+3 హౌసెస్ అసంపూర్ణ నిర్మాణం కారణంగా ప్రజాధనాన్ని వృదా చేసి కాలయాపన చేస్తున్నారని జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల ఆవేదన వ్యక్తం చేశారు. కదిరి మునిసిపల్ పరిధిలో నిర్మించిన టిడ్కో ఇళ్ళ నిర్మాణం పనులు సంవత్సరాలు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లకు మోక్షం ఎప్పుడు కలిగిస్తారని లబ్ది దారులు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుల నిర్లక్ష్యమా..?? లేక అధికారుల నిర్లక్ష్యమా..?? పేద ప్రజల సొంత ఇంటి కల కలగానే మిగిలిపోవాల్సి వస్తుంది. గతంలో లబ్ది దారుల దగ్గర ఇళ్ళ కేటాయింపు కోసం (లాటరీ పద్దతిలో ) డబ్బులు కూడా వసూలు చేశారు. మునిసిపల్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధి దారులు మాత్రం ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేకుండా ఇళ్లను కేటాయిస్తామని చెప్తున్నారు. గతంలో పేద మధ్యతరగతి ప్రజలు దగ్గర వసూలు చేసిన డబ్బులు తిరిగి వెనక్కి ఇచ్చి, జీ+3 ఇళ్ళ నిర్మాణం తొందరగా పూర్తి చేసి పేద, మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కళను తొందరగా తీర్చాలని కదిరి జనసేన పార్టీ తరపున కోరుకుంటున్నామన్నారు.



# రంగులపై చూపించే శ్రద్ధ గూగూడు గ్రామ సమస్యలపై పెట్టండి..!

- ఎమ్మెల్యే ఆలయ రంగులపై చూపించే శ్రద్ధ గూగూడు గ్రామ సమస్యలపై పెట్టండి
- ఏళ్ళ నాటి ఆచారాలను మార్చడానికి ప్రభుత్వాలకు హక్కెక్కడిది ??
- గూగూడు పర్యాటక కేంద్రంగా చేస్తామన్న హామీ ఏమైంది ?
- స్వామి వారి పవిత్రతను కాపాడాలని జనసేన నాయకులు వినోదం నారాయణస్వామి, గూగూడు సాకే రాజు, బాబు డిమాండ్



నార్పల (జనస్వరం) : నార్పల మండల జనసేన పార్టీ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ అధ్యక్షతన, మండల నాయకులూ తుపాకుల భాస్కర్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పై జనసేన పార్టీ నాయకులూ గూగూడు పంచాయితీ జనసేన నాయకులు తీవ్ర స్థాయి విమర్శలు చేసారు. నాయకులు సాకే రాజు, నారాయణస్వామి మాట్లాడుతూ మతసామరస్యలకు ప్రతీకగా వెలుగొందుతున్న శ్రీ గూగూడు కుళ్లాయి స్వామి ఆలయ రంగుల మార్చడంపై ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ఉన్న శ్రద్ద గూగూడు గ్రామా సమస్యలపై పెడితే బాగుంటుందన్నారు. బ్రహ్మోత్సావాలకు వచ్చే భక్తులకు కనీస వసతులు లేక ఇబ్బ ందులు పడుతున్నారు. వాటికి పరిష్కారం చేయకుండా ఆలయ రంగులను మార్చే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమయ్యారు అని విమర్శించారు. దాదాపు 2. 50 లక్షలు ఆలయ నిధులు దుర్వినియోగం చేయడమే కాకుండా గత 100 సం. నుండి వస్తున్న ఆచారాలను తమ స్వార్థ ప్రయోజనాలకై ఇష్టారాజ్యాంగ ప్రవర్తిస్తూ భక్తి భావనలతో ఉండాల్సిన ఆలయ ప్రాంగణంలో గొడవల, దూషణలతో భయంకర వాతవరణాన్ని సృష్టించి భక్తుల మనోభావాలు దెబ్బ తీయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్లు మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు సరైన వసతి, మహిళలకు స్నాన గదులు లేక కళ్యాణ్ కట్ట వద్దనే స్త్రీలు పురుషులు ఒకేచోట యిబ్బంది పడుతున్నారు. ఆలయ వసతి గదుల వద్ద ఆపరిశుభ్రత, వాటిలో సరైన సౌకర్యాలు కల్పిస్తే కొందరికైనా ఉపయోగపడుతాయి. ఏటా లక్షల్లో ఆదాయం వస్తున్నా వసతులు కల్పనలో జాప్యం ఎందుకని, గ్రామంలో చెత్త ఎక్కడికి అక్కడ పేరుకుపోయి రోడ్లు దుర్వాసన వస్తు న్నాయి. ఎన్నికలముందు గూగూడు గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కేశారు. అలాగే ఆలయం వరకు రోడ్ విస్తరణ పనుల సంగతి ఏంటని ఎన్నికల సమయంలో హడావిడి తప్ప మల్లి వాటి సంగతే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇలా ఎన్నో సమస్యలని పక్కన పెట్టి అనవసర కార్యక లాపాలతో ప్రజలను వారి మనోభావాలను బెబ్బతీస్తు మరోసారి వైసీపీ ప్రభుత్వం రంగుల ప్రభుత్వం అని నిరూ పించారు. మీకు చిత్త శుద్ధి ఉంటే ఆచారాలు, సంప్రదాయాలకు విలువ యిచ్చి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే కచ్చితంగా భక్తుల మనోభావాలను గౌరవించి మతాలకతీతంగా ఉన్న రంగులు వేయించి మత సామర స్యానికి ప్రతికగా ఉన్న ఈ క్షేత్రం పవిత్రతను, భక్తులు మనోభావాలకు విలువిస్తూ కుళ్ళాయి స్వామి వారిక్షేత్రం పవిత్రతను కాపాడాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేని హెచ్చరిస్తున్నామన్నారు. వినోదం లోకేష్, బాబు, నారాయణస్వామి గూగూడు జనసైనికులు పాల్గొన్నారు.

# రుషికొండను మింగేస్తే చూస్తూ ఊరుకునేది లేదు : వైజాగ్ జనసేన నాయకులు

**విశాఖపట్నం (జనస్వరం)** : రుషికొండ ప్రాంతాన్ని త్వరలో విశాఖ రాబోతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ సందర్శిస్తారని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు కోన తాతారావు పేర్కొన్నారు. ఆదివారం రుషికొండ వద్ద జరిగిన నిర్బంధ ఘటన పై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారని.. నిరసన కొనసాగించాలని ఆదేశించారని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి... అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా? కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులను నిర్బంధిస్తారా ? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఆయన అని ధ్వజమెత్తారు. సోమవారం విలేకరుల సమావేశంలోనూ, మీడియా ప్రతినిధులతోనూ ఆయన మాట్లాడారు. ప్రజల పక్షాన నిలిచి న్యాయం గురించి పోరాడుతున్న కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పైనా, హైకోర్టు న్యాయవాది కె.ఎస్.మూర్తిపైనా అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నామని, వెంటనే కేసు ఉపసంహరించుకోవాలన్నారు. పర్యాటక రంగానికి సంబంధించిన నిర్మాణాలు ప్రభుత్వ ఆస్తులని, వాటిని చూస్తే తప్పేమిటని ప్రశ్నించారు. 19968చదరపు మీటర్లకు




అనుమతులు తీసుకుని 70 ఎకరాల్లో నిర్మాణాలకు వీలుగా రుషికొండను తవ్వుతున్నారన్నారని ఆరోపించారు. వ్యర్థాలు తీరం వెంబడి వేసుకునేలా కలెక్టర్ అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. మూర్తియాదవ్ చేసే పోరాటానికి జనసేన నాయకులు, శ్రేణులు మద్దతుగా నిలుస్తామన్నారు. జీవీఎంసీకి సుమారు రూ.18 కోట్లు కట్టాలని ఆన్‌లైన్‌లో చూపిస్తుండగా... జీవీఎంసీ అధికారులు కేవలం రూ.10వేలు మాత్రమే కట్టించుకున్నారని, పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించకున్నా పనులు చేస్తున్నారని ఆరోపించారు. అనుమతించిన ప్లాన్ ప్రతిని నిర్మాణ స్థలం దగ్గర ప్రదర్శించాలన్న నిబంధనను కూడా నిర్మాణ సంస్థ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సుమారు 9.8 ఎకరాల్లో నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఉండగా.. కొండచుట్టూ రేకులతో ఫెన్సింగ్ ఎందుకు వేశారని ప్రశ్నించారు. విధ్వంసంతో ప్రస్తుత ప్రభుత్వపాలన మొదలైందని.. నేటికీ అదే విధంగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దీనికి ముగింపు పలికే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎస్. రాజు మాట్లాడుతూ నేటి ప్రభుత్వపాలన నియంతృత్వాన్ని గుర్తు చేస్తోందన్నారు. భీమిలి ఇన్‌ఛార్జి సందీప్ మాట్లాడుతూ అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతుకలను నొక్కలేరన్నారు. వైజాగ్ ప్రజల ఆస్తి, ఆంధ్ర ప్రజల ఆస్తి. అలాంటి దానిని ప్రవైట్ పరం చేశారు. ఎర్రమట్టి దిబ్బలను ఎలా దోచేశారో, ఋషికొండను కూడా అలాగే మింగేస్తున్నారు. ఎవడబ్బా సొత్తని 80 ఎకరాల మేర ఫెన్సింగ్ వేశారు. అటు పర్యాటక శాఖకు మచ్చ తెచ్చేలా, మత్సకారుల జీవన భృతిని నాశనం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# ఆమదాలవలసలో జనంతో - జనసేన



**ఆమదాలవలస, (జనస్వరం)** : ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్ (ఎంపీటీసీ) ఆధ్వర్యంలో జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు సింగన్నపాలెం పంచాయతీ, లక్ష్మీపురం గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేదు. రాష్ట్రంలో జాబులు కల్పించలేకపోవడం వల్ల రోజురోజుకీ నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. యువత అందరకి కూడా జాబులు రావాలి, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించి గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తులగాపు మౌళి, ధూబా సంఘం నాయుడు, సేపన రమేశ్, కొత్తకోట శ్రీను, కిల్లాన నరేష్, ప్రసాద్, మోహన్, కిరణ్, జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ధన్యవాదాములు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.

# గ్రామాలలో జనసేన ప్రజా పోరాట యాత్ర

**పత్తికొండ (జనస్వరం)** : పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం నాయకులు నాయకల్ బాబ్జి, మధుసూదన్, ఆగిపోగు నాగరాజ్ ఆధ్వర్యంలో జనసేన ప్రజా పోరాట యాత్ర కొనసాగించడం జరిగింది. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ నరసాపురం గ్రామంలో కొన్నిచోట్ల గత అనేక సంవత్సరాల క్రితం అరకొర సిసి రోడ్డు నిర్మించినప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ అసలే లేదన్నారు. ఈ గ్రామంలో కొంతమంది వ్యక్తులు తన గుప్పెటలో పెట్టుకొని ప్రజలు ఏమైనా ప్రశ్నిస్తే వారికి ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. చాలమంది వృద్ధులకు అర్హులైన వారికి ఫించన్లు అందట్లేదని తమ దృష్టికి తెస్తూ కన్నీటి పర్యంతమయ్యారన్నారు. బోయినపల్లి గ్రామంలో బిల్డింగుల్లో సిసి రోడ్డు అసలే లేదు. మిట్టమీద ఏరియాలో త్రాగునీటి సమస్య ఉందని చెప్పారు. ఇప్పటికైనా ఈ గ్రామాలలో అభివృద్ధి చేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, నాగేశ్వరరావు, పులిశేఖర్, తిరుపాల్, గద్దల రాజు, కాశి ,మాలిక్ భాష, కళ్యాణ్, మద్దిలేటి, సుధీర్, కిరణ్, హరి తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ప్రాంతాల్లో జనసేనపార్టీ మ్యానిఫెస్టో



**పార్వతీపురం (జనస్వరం)** : వీరఘట్టం మండలం మండలం, ములలంక, గాదెలలంక, పెద్దూరు గిరిజన గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు పర్యటించారు. గిరిజన ప్రాంతాల్లో పల్లె పల్లెకు – గూడు గూడుకు జనసేన పార్టీ మ్యానిఫెస్టో, సిద్ధాంతాలు ప్రజలకు అర్థమైన రీతుల్లో జనసేన నాయకులు మత్సపుండరీకం వివరిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి ఐదు నుండి ఎనిమిది గ్యాస్ సిలిండర్ల ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. తెల్లరేషన్ కార్డుదారులకు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. వ్యవసాయం చేసిన రైతులకు ఐదు వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం జనసేన పార్టీ కల్పిస్తుందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు. అలాంటి నాయకుడుని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని ఆయన పిలుపునిచ్చారు. నాలుగు వారాలుగా గిరిజన ప్రజల దగ్గరకి వెళ్లి పలు కుటుంబాలను కలిసి జనసేన పార్టీ సిద్ధాతాలు గురించి వివరంగా చెప్పడం జరిగిందన్నారు. గిరిసేన – జనసేన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అపూర్వమైన స్పందన లభిస్తోందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శ



**ఎచ్చెర్ల, (జనస్వరం)** : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలం లోపెంట పంచాయితీ చెందిన కే.బొడియ్యతో పాటు వాళ్ళ కుటుంబ సభ్యులకు రోడ్డుప్రమాదం జరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం లోపెంట పంచాయతీ జనసేనపార్టీ నాయకులు దుర్గారెడ్డి, ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ కి తెలియజేశారు. శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ దగ్గరకు వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు ఎటువంటి కష్టం వచ్చినా మేమున్నామని, జనసేనపార్టీ ఉందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లావేరు మండల నాయకులు బార్నాల దుర్గారావు, కాకర్ల బాబాజీ అలాగే జనసైనికులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు




**అనంతపురం, (జనస్వరం)** : అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి నగరంలోని స్థానిక సప్తగిరి సర్కిల్ నందు జనసేనపార్టీ కార్యాలయంలో అనంతపురం జిల్లా జనసేనపార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రధాన సమస్యలు హెచ్ఎల్‌సీ కాలువ ఆధునికరణ, బీటీ ప్రాజెక్టుకు నీరు తీసుకురవడం, గుంతకల్ స్పిన్నింగ్ మిల్ పునఃప్రారంభం, రైతులకు రావాల్సిన పంట బీమా, వృద్ధాప్య, మహిళ పెన్షన్, కాపు కార్పొరేషన్ నిధులు, సీపీఎస్ రద్దు అంశాల గురించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు విద్యుత్, ఆర్టీసీ బస్టాండ్ ఛార్జీల పెంపు, జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకుల చేస్తున్న భూకబ్జాలు, అధికార మదంతో చేస్తున్న దౌర్జన్యాల గురించి తీవ్రంగానే చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు టి.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం, జిల్లా వ్యాప్తంగా పట్టణ కమిటీలు, బూత్ కమిటీల ఏర్పాటు రాబోయే రాయలసీమ పట్టభద్రుల ఎలక్షన్స్ లో జనసేనపార్టీ పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక, త్వరలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాయలసీమలో చేపట్టబోయే 'జనవాణి' కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన సమస్యలు లేవనెత్తే అంశాల గురించి చర్చించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి పి.భవాని రవికుమార్, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, తాడిపత్రి ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, రాయదుర్గం ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, హిందూపురం ఇంచార్జ్ ఆకుల ఉమేష్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురలీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు దాసరి రామాంజనేయులు, కుమ్మర నాగేంద్ర, పత్తి చంద్రశేఖర్, అబ్దుల్, రాయలసీమ సంయుక్త మహిళ కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత,. పసుపులేటి పద్మ, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ, ఇండ్ల కిరణ్ కుమార్ వాల్మీకి గౌతం, చంద్రశేఖర్, వాసగిరి మణికంఠ, ఏ.వి.రమణ, కె.సంజీవ రాయుడు, కోన చంద్రశేఖర్, బొగ్గరం శ్రీనివాసులు, లక్ష్మీ నరసయ్య, ఎం.ముత్యాలు, సంయుక్త కార్యదర్శిలు అవుకు నాగశెట్టి విజయకుమార్, పి.అనురాధ, బొమ్మల పురుషోత్తం రెడ్డి, హరికేరి జీవన్ కుమార్, బాల్యం రాజేష్, దూడి జయరామాంజనేయులు, డి.కె.జయమ్మ, ముప్పూరి కిష్ట, చిలుమత్తూరి వెంకటేష్, నాయకులు దేగల మహేష్ పాల్గొనడం జరిగింది.

# రాజోలు నియోజకవర్గ జనసైనికులకు కిట్ల పంపిణీ

**రాజోలు (జనస్వరం)** : రాజోలు నియోజకవర్గం గూడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, పీఏసీ సభ్యులు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో జనసేన ఇంచార్జ్ లేకపోయినా జనసైనికులు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్‌ని సీఎం చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గం జనసేన నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, గంటా కృష్ణ, తోట నాని, జక్కం బాబ్జి, పులి భుజంగరావు, యర్రంశెట్టి మధు, యడ్లపల్లి మహేష్, పులపర్తి రాంబాబు, పిప్పళ్ల దుర్గా ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేటలో పింగళి వెంకయ్య జయంతి



**రాజంపేట (జనస్వరం) :** భారత స్వాతంత్ర సమరయోధుడు ,మన జాతీయ జెండా రూపకర్త కీర్తిశేషులు పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా ఈ రోజు రాయచోటి జనసేనపార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, షైక్ రియాజ్ నేతృత్వంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. భారత దేశంలో ప్రతిఒక్కరూ ఆయన చేసిన సేవల పట్ల గుర్తెరగాలని పేర్కొన్నారు. అదేవిధంగా జనసేనపార్టీ నాయకులు రామశ్రీనివాస్ మాట్లాడుతూ "స్వాతంత్ర్య సమరయోధులు, సాహితీవేత్త, బహుభాషా కోవిదులు, భారత జాతీయ పతాకానికి రూపకల్పన చేసి మన తెలుగువారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఆయన చివరికి తినడానికి ఆహారం లేకుండా చాలా రకాల సమస్యలు ఎదుర్కొని తుది శ్వాస విడిచారు. అటువంటి పరిస్థితి ఏ ఒక్కరికి కూడా రాబోయే తరాల వారికి పునరావృతం కాకుండా అందరూ భావితరాల భవిష్యత్తు దేశం, సమాజం కోసం ఎంతో మంది మహనీయులు చేసిన సేవలు త్యాగాలను గుర్తు చేసుకొవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని కొనియాడుతూ పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మౌలానా రషీద్ అహ్మద్ ఖాసిమ్, అరిఫ్, షాహిద్, వెంకటేష్, సుబ్బయ్య, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని వైసీపీ ఎమ్మెల్యే : నాసిర్ అహ్మద్



**చంద్రగిరి (జనస్వరం) :** ఎంతో మంది ప్రజా ప్రతినిధులు మారుతున్నారు, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ దామలచెరువు తలరాత మారటం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాకాల మండలంలోనే 2 వ అతిపెద్ద పంచాయతీ. సంవత్సరానికి 3 నెలలు మామిడి వ్యాపారానికి పెట్టింది పేరు. మండలానికి రెవిన్యూ జనరేట్ అవుతోంది కూడా ఎక్కువగా దామల చెరువు నుండి. ఇవ్వన్నీ పేరుకే గానీ అభివృద్ధి మాత్రం శూన్యం. దామల చెరువులో పూర్తిగా సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువ ఉన్న వీధి ఒక్కటి లేదు. చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు 2 దఫాలుగా ఇక్కడ అధికారంలో ఉన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా దామలచెరువు లోని ప్రతి వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మిస్తాం అని మాటిచ్చారు కానీ చేసింది లేదు. డ్రైనేజీ కాలువలు లేవు కానీ, డ్రైనేజీ పన్నులు మాత్రం వేస్తారని జనసేన నాయకులు నాసిర్ అహ్మద్ అన్నారు. ఉన్న కాలువలు అన్న శుభ్రంగా ఉన్నాయా అంటే అవి లేవు దీని వలన పసిపిల్లలు అనారోగ్యం బారిన పడి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఓట్ల సమయంలో ఉండే శ్రద్ధ ప్రజల పైన, ప్రజా సమస్యల పైన అధికారం వచ్చాక మీకు ఎంధుకుండదని ప్రశ్నించారు. ఇంటి నుండి వచ్చే వ్యర్థము ఇంటి వెనుక గుంతలు తీసుకుని నిల్వ చేసే పరిస్థితి ఏర్పడిం దన్నారు. దామలచెరువులోని ప్రతి వీధిలో రోడ్డులు నిర్మించాలి. డ్రైనేజీ కాలువ లు వెయ్యాలి. ఉన్న కాలువలు క్రమం తప్పకుండ శుభ్రపరచాలని జనసేన పార్టీ తరపున కోరుకుంటున్నామని నాసిర్ అహ్మద్ అన్నారు. అతి తొందరలో దీని పైన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## అభివృద్ధిని గాలికి వదిలేసిన వైసీపీ నాయకులు

### ఎరుకుల పార్వతి



**ఆలూరు (జనస్వరం) :** గాలి మాటలు చెప్పి గాలికి వదిలేశారని జనసేన వీర మహిళ ఎరుకుల పార్వతి అన్నారు. ఆమె మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో చుట్టుపక్కల గ్రామాల్లో నుండి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నా రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిండు గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గడప గడప కార్యక్రమంలో అభివృద్ధి చేశామని చెబుతున్నారు తప్ప ఎక్కడా అభివృద్ధి కనిపించడంలేదన్నారు. ఆలూరు మండలంలో చుట్టుపక్కల గ్రామాల్లో ప్రతి వార్డులో సమస్యలు ఉన్నాయని మరి నాయకు లకు కనిపించడం లేదా అని ఘాటుగా విమర్శించారు. కొన్నిచోట్ల సిసి రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మురికి నీరు రోడ్లపై నిలచడం వల్ల గ్రామ ప్రజలకు డెంగ్యూ మలేరియా వంటి విశ్వజ్వరాలు వస్తున్నాయన్నారు. బ్లీచింగ్ పౌడర్ కూడా గ్రామంలో సరిగా చల్లడం లేదని కొన్ని చోట్ల డ్రైనేజీ కాలవలు ఉన్నప్పటికీ ఆ డ్రైనేజీ కాలువలు కూడా నిండిపోయిన పట్టించుకోవట్లేదన్నారు. ఇక్కడున్న నాయకులు పదవుల కోసం పాకులాడుతున్నరే తప్ప ప్రజల సమస్యలపై స్పందించడం లేదు. ఇప్పటికైనా ప్రజల సమస్యలపై స్పందించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## జనసేన నాయకులు ఆధ్వర్యంలో ఎర్రవరం గ్రామంలో పవనన్న ప్రజాబాట



**శ్రీకాకుళం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం ఎర్రవరం పంచాయతీ ఎర్రవరం గ్రామలో పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు, సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్ కరిమజ్జి.మల్లీశ్వరావు పల్లె పల్లెకు అలుపు ఎరుగని ప్రచారం చేస్తూ జనసేన మ్యానిఫెస్టో, సిద్దాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్లితున్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు. రాష్ట్రంలో జాబులు కల్పించలేకపోవడం వల్ల రోజురోజుకీ నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. యువత అందరకి కూడా జాబులు రావాలి, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించి, గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి, జనసేన పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా రిక్వెస్ట్ చేయడం జరిగింది. ప్రజలకు అర్ధమైన రీతుల్లో వివరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గెలిచినట్లు అయితే సంవత్సరానికి 5గ్యాస్ సిలిండర్ల ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. తెల్లరేషన్ కార్డుదారులకు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. వ్యవసాయం చేసిన రైతులకు పెన్షన్ సౌకర్యం కలదు. వృద్దులకు వృద్ధాశ్రమం నిర్మించడం జరుగుతుంది. పవన్ కళ్యాణ్ ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు కాబట్టి అలాంటి నాయకుడుని గెలుపించుకోలసిన బాధ్యత మనపైన ఉంది. అలాగే ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి ప్రతి గడపకి నిత్యం ప్రజల దగ్గరకి వెళ్లడం జరుగుతుంది. మేము ప్రతి గడపకు ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని కలిసి ప్రజలకు అర్ధమైన రీతిలో జనసేన మేనిఫెస్టో వివరించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో రణస్థలం మండలం కృష్ణాపురం పంచాయతీ జనసేనపార్టీ యంపిటీసి అభ్యర్థి పోట్నూరు లక్ష్మనాయుడు, మహంతి రామస్వామి నాయుడు పాల్గొన్నారు. పవనన్న ప్రల్లెబాట ప్రారంభించి 95వరోజు సుదీర్ఘంగా ప్రజల దగ్గరకి వెళ్లి పలు కుటుంబాలను కలిసి మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పడం జరిగింది. పవనన్న ప్రజాబాట తాము ప్రారంభించిన ప్రజలనుండి అపూర్వమైన స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇచ్చాం అని ఓటేసిన వారెవరూ ఈసారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, శివ, నాగరాజు, గౌరమ్మ, వెంకటేష్, రాము, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం మెడికల్ కాలేజీ, జిల్లా కేంద్రాలను అమ్మేసిన ఘనత నర్సాపురం ఎమ్మెల్యేది : బొమ్మిడి నాయకర్



**నర్సాపురం (జనస్వరం) :** నరసాపురం మండలం, సీతారామపురం నార్త్ మరియు సౌత్ పంచాయితీల క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ, గ్రామస్థాయి కమిటీ నరసాపురం మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్ శ్రీనివాస్ అధ్యక్షతన నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, పీఏసీ సభ్యులు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని సూచించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. నరసాపురం ఎమ్మెల్యే గడప గడపకు వైసీపీ అని చెప్పి ప్రజల దగ్గరికివెళ్తే సమస్యల కోసం నిలదీసి అడుగుతారని చెప్పి వాళ్ళ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి చక్కగా వాకింగ్ చేసి వస్తున్నారు. నరసాపురం మెడికల్ కాలేజీ మరియు జిల్లాకేంద్రాలను అమ్మేసిన ఘనత మన నరసాపురం ఎమ్మెల్యే ది అని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యుడికి బీమా చెక్కు అందజేత

**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుబ హనుమంత్ ఇటీవల దొడ్బల్లాపూర్ నుంచి బైక్ లో వస్తుండగా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై గాయపడి హాస్పిటల్ పాలయ్యారు. తాను క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడంతో ప్రమాదపు బీమా క్రింద 18 వేల రూపాయల చెక్కును జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు హనుమంత్ కి అనంతపురం జిల్లా జనసేనపార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి చేతులు మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాలు ప్రధాన కార్యదర్శి పి.భవాని రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు, ప్రాంతీయ కమిటీ మహిళా సభ్యులు, జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి తరానికి ఆదర్శం అమరజీవి పింగళి వెంకయ్య



**విజయనగరం (జనస్వరం) :** భారత జాతీయ త్రివర్ణ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం, స్థానిక బాలాజీ జంక్షన్ వద్దనున్న అంబేద్కర్ సామాజిక భవనంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు, త్యాడ రామకృష్ణారావు(బాలు) పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాగాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ రాజకీయం ఉపాధిగా మారిన నేటి తరానికి నిస్వార్ధమే ఊపిరిగా బతికిన అమరజీవి పింగళి వెంకయ్య ఆదర్శమని, భారత దేశం తలెత్తుకునే విధంగా భారతీయుల ఏకత్వానికి, సౌర్యానికి, స్వాభిమానానికి, సార్వాభౌమత్యానికి, సమున్నతికి ప్రతీకైనా ఇటువంటి మహనీయులను వర్ధంతులు, జయంతులప్పుడే ప్రభుత్వాలు తలుస్తాయే తప్ప వట్టిప్పుడు పట్టించుకునే పరిస్థితి లేదని వాపోయారు. ఇటువంటి మహనీయన్ని పవన్ కళ్యాణ్ సందేశం ఇచ్చినట్లు భారతదేశం గర్వించదగ్గ భారత రత్న ఇచ్చి గౌరవించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్. మురళీమోహన్, పిడుగుసతీష్, చెల్లూరి ముత్యాల నాయుడు, లోపింటి కళ్యాణ్, దువ్విగూడా రాజేష్,రాము, బూర్లి వాసు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన విద్యార్థి విభాగం వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



**తెలంగాణ, (జనస్వరం) :** తెలంగాణలో జనసేన విద్యార్థి విభాగం బలోపేతంలో భాగంగా విద్యార్థి విభాగం వాల్ పోస్టర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మిరియాల ఆవిష్కరించారు. గ్రేటర్ హైదరాబాద్ జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షులు మహేష్ పెంటల, ఓయూ ప్రెసిడెంట్ వినోద్ నాయక్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మోకురాల కృష్ణ, హైదరాబాద్ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శులు తోరం సూర్య, ప్రణీత, ఓయూ కమిటీ సభ్యులు పొన్నం పవన్, మద్దెల అరవింద్, శ్రీనివాస్ చెనిగెల, చిరంజీవి, విజయ్, క్రాంతి, సతీష్, హనుమత్ నాయక్, నిజాం కళాశాల విద్యార్థి నాయకులు మోతిలాల్, నాయకులు, జనసైనికులు, వెంకటేష్, ప్రకాష్, హేమంత్ లు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల ఫిక్స్డ్ డిపాజిట్లనూ వైసీపీ ప్రభుత్వం వదల్లేదు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట నిర్విరామంగా 80వ రోజున 40వ డివిజన్ స్థానిక మూలాపేటలోని శివాలయం ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ మూలాపేటలో నెల్లూరు నగరానికి ఎంతో ముఖ్యమైన, ఎంతో ప్రసిద్ధి చెందిన శివాలయం, వేణుగోపాలస్వామి ఆలయం, ధర్మరాజస్వామి ఆలయం వంటి దేవాలయాలు ఉన్నాయన్నారు. ఈ దేవాలయాలకు సంబంధించిన ఫిక్స్ డిపాజిట్ల వడ్డీలతో వివిధ రకాల కైంకర్యాలు, ఉత్సవాలు జరిపే ఆనవాయితీ ఉందన్నారు. కానీ ఈ వైసీపీ ప్రభుత్వం దేవాలయాలకు సంబంధించిన ఫిక్స్ డిపాజిట్లను తీసేసి ఆ నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. దేవునికి సంబంధించి ఏదైనా కైంకర్యాలు జరపాలంటే ఇప్పుడు ప్రభుత్వం మీద, దాతల మీద ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ ప్రాంతంలో బ్రాహ్మణులు ఎక్కువుగా నివసిస్తున్నారని, వారి కోసం గతంలో ఉండిన బ్రాహ్మణ కార్పొరేషన్ ను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వాపోయారని, అందరి సమస్యలను అధ్యయనం చేశామని, ప్రజలందరి ఆశీస్సులతో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, పవనన్న ప్రభుత్వంలో ప్రతి సమస్య తీరుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను అదుకున్న జనసేన నాయకులు గెడ్డం బుజ్జి



**పాయకరావుపేట (జనస్వరం) :** పాయకరావుపేట మండలం మంగవరం గ్రామస్థుడు బోడపాటి శ్రీను ఇళ్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. అంతే కాకుండా ఇంటి యజమాని అయిన శ్రీను కొన్ని రోజుల క్రితమే మరణించారు. ఈ విషయం గ్రామ జనసైనికులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి తెలియజేయడంతో శోకసంద్రంలో బాధపడుతున్న వాల్ల భార్యను పిల్లల్ని ఓదార్చి మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చి బియ్యం బస్తాలు, రెండు నెలలు సరిపడ నిత్యావసర సరుకులు, 5000 నగదు ఇచ్చి దైర్యం చెప్పారు. మంగవరం జనసేన నాయకులు కట్టా దొరబాబు ఆ కుటుంబానికి తన వంతుగా 3 బియ్యం బస్తాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గెడ్డం చైతన్య, జగ్గన్నదొర, పల్లి దుర్గారావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీను మామిడి వెంకటరమణ, కట్టా నరసయ్య జనసైనికులు పాల్గొన్నారు

## అభివృద్ధిని మరిచిన రాష్ట్ర ప్రభుత్వం




**ఎమ్మిగనూరు (జనస్వరం) :** ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్, ఆదేశాల మేరకు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు స్థానిక సాయి గణేష్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, లు మాట్లాడుతూ కాలనీలో స్థానికంగా ఎన్నో కుటుంబాలు నివసిస్తున్న సాయి గణేష్ కాలనీ అభివృద్ధికి నోచుకొక పోవడం రాష్ట్ర ప్రభుత్వం మరియు మునిసిపల్ అధికారుల వైఫల్యం అని గతంలో కన్నా మూడు రెట్లు ఇంటి పన్ను నీటి పన్ను వసూలు చేస్తున్నా అధికారులు కనీస సౌకర్యాలు కల్పించకపోతే ఎలా అని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు సాయి గణేష్ కాలనీ లో ఉన్న డ్రైనేజీ రోడ్ల సమస్యలపై దిష్టి సారించి పరిష్కారం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కరణం రవి, షబ్బీర్, రషీద్, బాలు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజాం పార్టీ కార్యాలయం ప్రారంభం

**రాజాం (జనస్వరం) :** రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఉర్లాపు పోలరాజు(యు.పి.రాజు) ఆధ్వర్యంలో రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం బొబ్బిలి రోడ్ సిరి కల్యాణమండపం పక్కన జనసైనికులు సమక్షంలో ప్రతేక పూజలతో కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్బంగా యు.పి.రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా జనసేన పార్టీ కార్యాలయంకి విచ్చేసి సమస్యలు తెలియజేసిన యెడల సమస్యలును పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారు ఎంపిక చేసిన అభ్యర్థినీ గెలిపించి రాజాం నియోజకవర్గం బహుమతిగా పవన్ కళ్యాణ్ గారికి ఇస్తామని అలాగే ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్లె గోవిందరావు, రెడ్డి బాలకృష్ణ, నమ్మి దుర్గారావు, లక్షుమనాయుడు, జగదీశ్, జయకృష్ణ, సింహాచలం రామకృష్ణ అనుదీప్ ఈశ్వర్ మరియు జనసైనికులు వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పవన్ సమక్షంలో పార్టీలోకి చేరిన తోట సుబ్బారావు



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో తోట సుబ్బారావు, ఇతర పార్టీ నాయకులు చేరారు. ఈ సందర్భంగా అధినేత కళ్యాణ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి నాయకులను కలుపుకుని పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసి విజయం దిశగా అడుగులు వేయాలని తోట సుబ్బారావుకి, నాయకులకు సూచించారు.

## సింగేటి ఆదిలక్ష్మికి ఆర్థిక సాయం



**ధర్మవరం (జనస్వరం) :** ధర్మవరం పట్టణంలోని 39 వ వార్డు రామ్ నగర్ కు చెందిన సింగేటి ఆదిలక్ష్మికి చిన్నతనంలోనే తల్లితండ్రులు, తన అన్న బాబూ ముగ్గురు చనిపోవడంతో అప్పటినుంచి ఆమెను వారి బంధువులు సింగేటి బేబీ, సింగేటి సరస్వతి పెంచుకుంటూ వచ్చారు. అయితే ఈనెల ఆమెకు పెళ్ళి కూడా ఫిక్స్ చేశారు, ఈ విషయం సేవ్ ధర్మవరం కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పర్యటిస్తున్నప్పుడు తెలుసుకొని వారికి పెళ్లి ఖర్చులకు గాను 5 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు.

## ప్రభుత్వ పథకాలు అందడం లేదని చెబితే కేసులు పెడతారా?

**చిత్తూరు, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, వేపనపల్లి గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో తమకు రావాల్సిన సంక్షేమ పథకాలు రావడం లేదన్న విషయాన్ని ఎమ్మెల్యేకు విన్నవించుకున్న వారి మీద అక్రమ కేసులు నమోదు చేయడం భావ్యం కాదని చిత్తూరు జిల్లా జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీ కుటుంబానికి చెందిన ఐనా జశ్వంత్ ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ఆరా తీస్తే సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పారన్న అక్కసుతో 16 ఏళ్ళ ఆ యువకుడిని పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం. జశ్వంత్ కుటుంబానికి మద్దతుగా వెళ్లిన మా పార్టీ నాయకుల మీద అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసులు మోపడం వైసీపీ ప్రభుత్వం వైఖరిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు, నాయకుల నిర్లక్ష్యంగా ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి కోనేరు అస్తవ్యస్తం

### లక్ష్మణ కుటాల



**కదిరి (జనస్వరం) :** శ్రీ మధ్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బృగు తీర్థాన్ని అధికారుల, నాయకుల నిర్లక్ష్యం కారణంగా శవాలు, కళేబరాలు, మురికి నీరు చేరి మురుగు కాలువలాగా మారిపోయిందని జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ మురుగు నీటి వల్ల దోమలు, పురుగు పుట్రవల్ల అక్కడ నివసించే స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే 14.11.19వ తేదీన స్వామి వారి బృగు తీర్థ అభివృద్ధి పనులు ప్రారంభించి మూడు సంవత్సరాల కాలం గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన ప్రతిసారీ పూర్తి చేస్తాం అంటూ దాటవేత ధోరణితో కాలయాపన చేస్తున్నారు. కోనేరు అభివృద్ధి కోసం కేటాయించిన 2.50 కోట్ల రూపాయలకు పైగా నిధులు ఏమయ్యాయి అని స్థానికులు, భక్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అనుభవం లేని వారికి పుష్కరిణి అభివృద్ధి పనులు అప్పగిస్తే వాళ్ళ ఇష్టానుసారం నాణ్యమైన పనులు చెయ్యకుండా అరకొర పనులు చేసి చేతులు దులుపుకోవాలని చూసిన తరుణంలో మధ్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆగ్రహించిన విధంగా ఎన్నడూ లేని విధంగా కదిరి పట్టణంలో అకాల వర్షాలకు వరదలు వచ్చి కోనేరు మొత్తం కొట్టుకొని వెళ్ళిపోయింది. శ్రీ మధ్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం నిత్యం వేలసంఖ్యలో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు గతంలో కోనేరులో స్థానం ఆచరించి దర్శనం కోసం వెళ్లేవారు ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం వల్ల భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మరొక 6 నెలల్లో శ్రీ మధ్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవ్వనున్నాయి. అప్పుడు హడావిడి చేసే బదులు ముందుగానే కోనేరు అభివృద్ధి పనులు పూర్తి చేస్తే కదిరి పట్టణ ప్రజలు, స్వామి వారి భక్తులు ఎంతో సంతోషిస్తారని కదిరి జనసేన పార్టీ తరపున తెలియజేసుకుంటున్నామని అన్నారు.